

రాష్ట్రానికి ద్రోహం చేయాలనే ఆలోచనతో జగన్, ఆయన అనుచరులు నేషనల్ మీడియా వేదికగా అమరావతిలో గ్రీన్ కవర్ నాశనమవ్వతోందంటూ విషప్రచారం చేస్తున్నారు. రాజధాని అమరావతికి, రాష్ట్ర అభివృద్ధికి కూడా ఆటంకాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. వీరి కుట్రలను రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ

మంగళవారం 24.11.2026

INK OF TRUTH

జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 | సంచిక - 213 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00



సముద్ర భాగస్వామ్యాలకు సిద్ధం

విశాఖపట్నం(జర్నలిస్ట్ ఫైల్) : మారిటైం రంగంలో ఆగ్నేయాసియా దేశాలతో బలమైన, శాశ్వతమైన భాగస్వామ్యాలు కోరుకుంటున్నామని, సముద్ర అనుసంధానం, సాంకేతికత, స్వచ్ఛ ఇంధనం, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇండియా ఫౌండేషన్, భారత విదేశాంగ శాఖ సంయుక్త భాగస్వామ్యంతో విశాఖ నోవాటెల్ హోటల్లో నిర్వహించిన ఏషియన్- ఇండియా మారిటైం కాంక్లేవ్ లో విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరీటా గారితో కలిసి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. విశాఖపట్నానికి గొప్ప సముద్ర చరిత్ర ఉంది. విశాఖ భారతదేశ తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రానికి నిలయం. నేడు వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో ముఖ్యమైన కేంద్రంగా కూడా అభివృద్ధి చెందుతోంది. ఆగ్నేయాసియా దేశాలతో మన సంబంధాలు శతాబ్దాల నాటివి. ఆధునిక రవాణా వ్యవస్థలు అందుబాటులోకి రాకముందే మన తీర ప్రాంతాల మధ్య వ్యాపారులు, పరిశోధకులు ప్రయాణాలు చేస్తూ వస్తువులు, విజ్ఞానం, సంస్కృతిని పరస్పరం పంచుకునేవారు. కళింగపట్నం, మచిలీపట్నం వంటి ప్రాచీన నౌకాశ్రయాలు ఈ సంబంధాల్లో కీలక పాత్ర పోషించాయి. ఒకప్పుడు సముద్రమే మన తొలి రహదారి. నేడు ఆధునిక నౌకాశ్రయాలు, డిజిటల్ సాంకేతికత, స్వచ్ఛ ఇంధనం ద్వారా ఆ అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకునే అవకాశం మనకు ఉంది. అందుకే ఈ సదస్సుకు కనెక్టివిటీ-కన్వర్జెన్స్-కోఆపరేషన్ అనే థీమ్ ను ఎంచుకోవడం జరిగింది.

మారిటైం ఎకానమీకి ప్రాధాన్యత ఇస్తున్నాం : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారతదేశం తన సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కొత్త ప్రాధాన్యతను ఇస్తోంది. సాగరమాల, మారిటైమ్ ఇండియా విజన్ 2030, మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047 కార్యక్రమాల ద్వారా మెరుగైన నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణం, రవాణా, సరుకు నిర్వహణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెట్టుబడులు పెడుతున్నాం. భారత నౌకా నిర్మాణం, సముద్ర రంగాన్ని బలోపేతం చేసేందుకు దాదాపు రూ. 70,000 కోట్లతో కూడిన ప్యాకేజీకి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో రూ. 25,000 కోట్ల మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ కూడా ఉంది. భారతదేశ వాణిజ్యంలో దాదాపు 95 శాతం సరుకు రవాణా సముద్ర మార్గం ద్వారానే జరుగుతోంది. మన ఆర్థిక అభివృద్ధికి మెరుగైన నౌకాశ్రయాలు, నౌకాయాన మౌలిక సదుపాయాలు అత్యంత అవసరం. ప్రతి నూతన నౌకాశ్రయం పరిశ్రమలకు, వ్యాపారాలకు, యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది.

పరస్పర సహకారంతో ప్రగతి: ఇటీవల మనీలాలో జరిగిన భారత్-ఏసియాన్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి మోదీ గారు అనుసంధానం, పరిశోధన, విపత్తుల నిర్వహణ, సముద్ర భద్రత వంటి అంశాలతో కూడిన దీర్ఘకాలిక సముద్ర సహకార ప్రణాళికను ప్రతిపాదించి పరస్పర సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ దార్శనికతను సాకారం చేయడంలో ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉంది.

పొడవైన తీరం..ఏపీకి వరం : భారతదేశంలోనే అత్యంత పొడవైన తీర ప్రాంతాల్లో ఒకటైన ఏపీకి దాదాపు 1,053 కి.మీల సముద్ర తీరం ఉంది. సీఎం చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఏపీని మేజర్ మారిటైం,



- ఆసియాన్‌తో శాశ్వత బంధాలు • మారిటైం రంగంలో పరస్పర సహకారం
- ఏపీని అంతర్జాతీయ ముఖద్వారంగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్రంలో నాలుగు కొత్త పోర్టులు
- 2028 నాటికి 5 వేల మంది నిపుణులు
- ఏషియన్-ఇండియా మారిటైం కాంక్లేవ్‌లో మంత్రి లోకేష్

2 లో

ఖర్చుల లెక్కలు చెప్పాల్సిందే



- అభ్యర్థులందరికీ ఈసీ ఆదేశం
- ఫలితాల నుంచి 45 రోజుల గడువు
- చీరాల అభ్యర్థులకు 21 వరకు గడువు

2 లో

విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలోని 100 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరూ తమ ఎన్నికల వ్యయ వివరాలను నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. ఎన్నికల్లో విజయం సాధించినవారితో పాటు ఓటమి చెందిన అభ్యర్థులకూ ఈ నిబంధన వర్తిస్తుందని తెలిపారు. సవరించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం 99 పట్టణ స్థానిక సంస్థల్లో నవంబరు 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన పూర్తయిందని పేర్కొన్నారు. మురసు తుపాను కారణంగా చీరాల మున్సిపాలిటీలో ఓట్ల లెక్కింపు, ఫలితాలను నవంబరు 6న ప్రకటించినట్లు వివరించారు.
మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం-1955లోని సెక్షన్ 617(జ), ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం-1965లోని సెక్షన్ 343 ణ ప్రకారం ఫలితాలు ప్రకటించిన తేదీ నుంచి 45 రోజుల్లోగా ప్రతి అభ్యర్థి తమ ఎన్నికల

సాంకేతికతతో సుపరిపాలన

- వైద్యం నుంచి వ్యవసాయం వరకు వినియోగం విస్తరించాలి
- ప్రభుత్వ శాఖల పనితీరు, ఆదాయాలు పెంచాలి
- డేటా ఆధారిత నిర్ణయాలే భవిష్యత్తు పాలనకు దిక్సూచి

2 లో

- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావొద్దు
- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



ఆసియాలో భారత్ సత్తా.. మూడో స్థానం పటిష్ఠం

40.5 పాయింట్లకు పెరిగిన మొత్తం శక్తి స్కోరు

అమెరికా, చైనా తర్వాతి స్థానం మనదే

దౌత్యం, రక్షణ, సాంస్కృతిక రంగాల్లో పురోగతి

'ఆసియా పవర్ ఇండెక్స్-2026'లో వెల్లడి

న్యూఢిల్లీ: ఆసియాలో అత్యంత శక్తిమంతమైన దేశాల జాబితాలో భారత్ తన మూడో స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. ఆర్థిక సామర్థ్యంలో స్వల్పంగా వెనుకబడినప్పటికీ.. దౌత్య ప్రభావం,

మిగతా 3లో...

నీటి వాటాలపై పీటముడి

- కేటాయింపులపై ఏకాభిప్రాయం కుదరకుండానే ముగిసిన త్రిసభ్య కమిటీ భేటీ
- 19 టీఎంసీలు కావాలన్న ఏపీ
- ఫిబ్రవరి వరకు 21 టీఎంసీలు ఇవ్వాలన్న తెలంగాణ
- పూర్తిస్థాయి బోర్డు సమావేశంలో చర్చించాలని నిర్ణయం

2 లో



ఎన్వీడియా సీఈఓగా మళ్లీ జెన్సన్

- రాజీనామా చేసిన 11 రోజులకే పునర్నియామకం
- హువాంగ్ నాయకత్వంపై బోర్డు విశ్వాసం
- నిర్ణయాన్ని సమర్థించిన ట్రంప్

3 లో



నేపాల్‌కు భారత్ భారీ భరోసా

- అభివృద్ధి ప్రాజెక్టులకు రూ.24 వేల కోట్ల సాయం
- రైలు, రోడ్డు కనెక్టివిటీకి పెద్దపీట
- స్టార్టప్ ఇంక్యుబేటర్, ఐఐటీ హబ్ ఏర్పాటు
- ఎనిమిది కీలక ఒప్పందాలపై ఇరుదేశాల సంతకాలు
- అయోధ్య-జనక్‌పుర్ మధ్య కొత్త రైలు ప్రారంభం
- ప్రధాని మోదీతో నేపాల్ ప్రధాని బాలేంద్ర షా భేటీ

దిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) : నేపాల్ అభివృద్ధికి భారత్ భారీ చేయూత ప్రకటించింది. మౌలిక సదుపాయాల కల్పన, రవాణా అనుసంధానం, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాల్లో సహకారాన్ని విస్తరించేందుకు రూ. 24 వేల కోట్ల



ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. భారత్‌లో పర్యటిస్తున్న నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో సోమవారం దిల్లీలోని హైదరాబాద్ హౌజ్‌లో ఆయన సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, కీలక అభివృద్ధి ప్రాజెక్టులపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. అనంతరం ఎనిమిది కీలక అవగాహన ఒప్పందాలపై ఇరుదేశాలు

మిగతా 2లో...

మందుల కొరతకు చెక



- ఆరు నెలల అవసరాలకు ముందస్తు కొనుగోళ్లు
- మూడు నెలల విధానానికి స్వస్తి
- జనవరి-జూన్ అవసరాలకు రూ.275 కోట్లతో సేకరణ
- కాగ్ నివేదిక సూచనలతో నూతన విధానం
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

అమరావతి, నవంబర్ 23 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, సర్జికల్స్ కొరత లేకుండా సకాలంలో సరఫరా చేసేందుకు వైద్యారోగ్య శాఖ కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు మూడు నెలల అవసరాలకు అనుగుణంగా మందులు కొనుగోలు చేస్తున్న విధానానికి స్వస్తి పలుకుతూ, ఇకపై ఆరు నెలల అవసరాలకు సరిపడా ముందస్తు కొనుగోళ్లు చేపట్టాలని నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో మందుల కొనుగోలు, సరఫరాలో

మిగతా 3లో...

కార్పొరేషన్లలో కొత్త పాలకవర్గాలు



- అట్టహాసంగా మేయర్లు, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారాలు
- డిప్యూటీ మేయర్లుగా పలువురు ఏకగ్రీవ ఎన్నిక
- ఐదేళ్లపాటు కొనసాగనున్న నూతన పాలక మండళ్లు
- విశాఖ మేయర్ ప్రమాణ స్వీకారానికి మూడు నెలల వెసులుబాటు

అమరావతి: రాష్ట్రంలో తొలివిడతలో ఎన్నికలు జరిగిన 13 మున్సిపల్ కార్పొరేషన్లలో నూతన పాలకవర్గాలు కొలువుదీరాయి. మేయర్లు, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు సోమవారం అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులు నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు.

మిగతా 2లో...

సాంకేతికతతో సుపరిపాలన



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): ప్రభుత్వ పాలనలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని విస్తృతం చేసి మెరుగైన ఫలితాలు సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వైద్యం నుంచి వ్యవసాయం వంకు ప్రతి రంగంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఏఐ స్టాక్ ద్వారా ప్రభుత్వ శాఖల పనితీరుతో పాటు ఆదాయాలను మెరుగుపర్చాలని నిర్దేశించారు. భవిష్యత్తులో డేటా ఆధారిత నిర్ణయాలే పాలనలో కీలకంగా మారనున్నాయని స్పష్టం చేశారు.

రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ ద్వారా అందే అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రజల్లో సానుకూలతే పాలనకు కొలమానం : ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఏర్పడినప్పుడే మెరుగైన పాలన అందించేందుకు వీలవుతుందని సీఎం పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పర్యవేక్షణ లోపాలను గుర్తించి సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రతి శాఖ తన పనితీరును నిరంతరం సమీక్షించుకోవాలని ఆదేశించారు.

రెవెన్యూ, లీగల్ ఏఐ స్టాక్ ద్వారా వివిధ అంశాలను విశ్లేషిస్తున్నట్లు తెలిపారు. ఈ సాంకేతికతను సమర్థంగా వినియోగించుకుని శాఖలు అత్యుత్తమ పనితీరు కనబరిచేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు.

జవాబుదారీతనంతో పనిచేయాలి : ప్రభుత్వ పనితీరుకు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు ఒక కొలమానంగా ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. నిర్ణయాల అమలులో జవాబుదారీతనంతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖలతో పాటు ఆర్థిక, మున్సిపల్, ఇంధన శాఖల ఉన్నతాధికారులు, ఆర్టీజీఎన్ అధికారులు పాల్గొన్నారు.

నీటి వాటాలపై పీటముడి

హైదరాబాద్ : కృష్ణా జలాల పంపిణీపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య పీటముడి వీడలేదు. నీటి కేటాయింపులపై ఇరు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) త్రిసభ్య కమిటీ సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ మొత్తం 19 టీఎంసీల నీరు కావాలని కోరగా.. తెలంగాణ ఫిబ్రవరి వరకు 21 టీఎంసీలు అవసరమని ప్రతిపాదించింది. దీంతో ఈ అంశాన్ని పూర్తిస్థాయి బోర్డు సమావేశంలో మరోసారి చర్చించాలని నిర్ణయించారు.

సాగర్ నీటిపై తెలంగాణ పట్టు : నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 45 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్‌బాబు తెలిపారు. వచ్చే జులై వరకు ఈ నీటిని ఆచితూచి వినియోగించుకోవాల్సి ఉందన్నారు. హైదరాబాద్ తాగునీటి అవసరాలకే అప్పటివరకు 15 టీఎంసీలు కావాలని వివరించారు. సాగర్ నీటిని తాగునీటి అవసరాలు, కుడి, ఎడమ కాల్వలకే వినియోగించాలని సమావేశంలో స్పష్టం చేసినట్లు చెప్పారు.

హైదరాబాద్ తాగునీటికి పోను మిగిలే 25 టీఎంసీలపై చర్చిద్దామని ప్రతిపాదించినట్లు వెల్లడించారు. కృష్ణా డెల్టాకు చుక్క నీరు కూడా ఇచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. సాగర్‌లోని నీటిలో ఐదు టీఎంసీలు ఆవిరయ్యే అవకాశం ఉందన్నారు. ఏపీకి పులిచింతలలో 42 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, పట్టిసీమ ద్వారా కూడా కృష్ణా డెల్టాకు నీరు వస్తోందని రమేశ్‌బాబు వ్యాఖ్యానించారు.

డెల్టాకు నీరివ్వాల్సిందే! : కృష్ణా డెల్టాకు నీరు విడుదల చేయాలని సమావేశంలో గట్టిగా కోరినట్లు ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి తెలిపారు. ఈ విషయమై పది రోజుల క్రితమే బోర్డుకు లేఖలు రాసినట్లు వెల్లడించారు. పల్నాడు వాటర్ గ్రిడ్ అంశం సమావేశంలో చర్చకు రాలేదని చెప్పారు.

వాటర్ గ్రిడ్‌పై వాదన: పల్నాడు వాటర్ గ్రిడ్ అంశాన్ని తెలంగాణ అధికారులు సమావేశంలో ప్రస్తావించారు. అయితే ఆ పనులను గ్రామీణ నీటి సరఫరా శాఖ చేపడుతోందని, వాటికి సంబంధించిన వివరాలు తమకు తెలియవని ఏపీ జలవనరుల శాఖ అధికారులు పేర్కొన్నారు.

సెప్టెంబరులోనూ ఇదే పరిస్థితి : కృష్ణా జలాల పంపిణీపై గత సెప్టెంబరులో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలోనూ ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ అధ్యక్షతన జరిగిన ఆ భేటీకి తెలంగాణ ఈఎన్సీ రమేశ్‌బాబు, ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి హాజరయ్యారు. నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి పంపిణీ, ఎల్‌నినో ప్రభావంతో అదనపు నీటి కేటాయింపులు, తాగునీటి అవసరాలపై చర్చించారు. అప్పట్లోనూ ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సమావేశం వాయిదా పడింది. తాజాగా మరోసారి అదే పరిస్థితి నెలకొనడం గమనార్హం.

సముద్ర భాగస్వామ్యాలకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఇండస్ట్రియల్ గేట్ వేగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. గత ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్టు రికార్డు స్థాయిలో 91.17 మిలియన్ టన్నుల సరుకును నిర్వహించింది. ఈ విషయంలో దాదాపు 10 శాతం వృద్ధి నమోదైంది. రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడల్లో 4 నూతన పోర్టుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పోర్టులు రవాణా అనుసంధానాన్ని మెరుగుపరచడంతో పాటు ఏపీ, పొరుగు రాష్ట్రాల్లోని పరిశ్రమలకు తోడ్పాటునందిస్తాయి. దుగరాజపట్నంలో దాదాపు రూ.30వేల కోట్ల పెట్టుబడితో మేజర్ షిప్ బిల్డింగ్ క్లస్టర్ ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం. గత వారమే విశాఖపట్నంలో పోర్టుల విస్తరణ, లాజిస్టిక్స్, ప్రత్యేక టెర్మినల్స్, నౌకల మరమ్మతులు వంటి రంగాలకు సంబంధించి దాదాపు రూ.7,500 కోట్ల విలువైన ఐదు సముద్ర రంగ అవగాహన ఒప్పందాలు కుదిరాయి. పోర్టులను పరిశ్రమలతో, పరిశ్రమలను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించడమే మా ప్రధాన లక్ష్యం.

డిజిటల్ కనెక్టివిటీ సెంటర్ గా విశాఖపట్నం : సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థలో డిజిటల్ అనుసంధానం కూడా కీలకంగా మారుతోంది. ఈ మార్పునకు విశాఖపట్నం కీలక కేంద్రంగా నిలుస్తోంది. విశాఖపట్నంలో గిగావాట్ స్థాయి ఏఐ హబ్‌ను అభివృద్ధి చేయడంతో పాటు డేటా సెంటర్లు, అంతర్జాతీయ సముద్రగర్భ కేబుల్ అనుసంధాన వ్యవస్థల ఏర్పాటుకు గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్రకటించింది. మూడు అంతర్జాతీయ సముద్రగర్భ కేబుళ్లు విశాఖపట్నంలో ల్యాండ్ కానున్నాయి. రుషికొండలో సిఫీ సంస్థ అభివృద్ధి చేస్తున్న విశాఖపట్నం తొలి ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశాం. ఈ ఏడాది ప్రారంభంలో న్యూఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఒక ఆసక్తికరమైన అనుభవాన్ని పంచుకున్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ విశాఖపట్నం మీదుగా వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పట్లో విశాఖపట్నం ప్రశాంతమైన, అపార అవకాశాలున్న సముద్రతీర నగరంగా తనకు గుర్తుండిపోయిందని చెప్పారు. విశాఖపట్నం అంతర్జాతీయ ఏఐ హబ్‌గా మారుతుందని తాను అప్పట్లో ఊహించలేదని ఆయన పేర్కొన్నారు. నేడు ఆ అవకాశాన్ని వాస్తవరూపంలోకి తీసుకొస్తున్నాం.

ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా శ్రీసిటీ, తిరుపతి :



మన వాణిజ్యాన్ని మోసుకెళ్లే సముద్రాలే డిజిటల్ ప్రపంచాన్ని అనుసంధానించే సముద్రగర్భ కేబుళ్లకు కూడా మార్గాలుగా మారుతున్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా.. మన పోర్టుల్లో ఏఐ, డిజిటల్ సొంకేతికతను వినియోగించడంలో అపారమైన అవకాశాలను చూస్తున్నా. స్మార్ట్ పోర్టుల ద్వారా జాప్యాన్ని తగ్గించవచ్చు. భద్రతను మెరుగుపరచవచ్చు. లాజిస్టిక్స్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చవచ్చు. శ్రీసిటీ, తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని కూడా బలోపేతం చేస్తున్నాం. విశాఖపట్నం సమీపంలోని తర్లువాడలో ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. బలమైన పోర్టులు, మెరుగైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి చెందుతున్న తయారీ రంగంతో ఆసియాన్ సప్లై చెయిన్స్ లో ఏపీ ఒక ముఖ్యమైన భాగస్వామిగా ఎదగగలదు.

గ్రీన్ ఎనర్జీ రంగంలో మరో సౌదీ అరేబియాగా ఏపీని తీర్చిదిద్దుతాం : క్లీన్ ఎనర్జీ రంగం ఏపీకి మరో ప్రధాన అవకాశం. సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ రంగాల్లో అపారమైన సామర్థ్యం ఉంది. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియం ఎగుమతుల్లో కీలక రాష్ట్రంగా ఎదగాలన్నది మా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ రంగంలో సౌదీ అరేబియాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సూర్యరశ్మి, పవన శక్తి, సాంకేతికతను వినియోగించి స్వచ్ఛమైన ఇంధనాన్ని ఉత్పత్తి చేయడం ద్వారా ఆ లక్ష్యాన్ని సాధించాలనుకుంటున్నాం. కాకినాడలో ఏఎం గ్రీన్ సంస్థ తన ప్లాంట్ ప్రారంభమైన తర్వాత ప్రతి ఏడాది దాదాపు 70వేల టన్నుల గ్రీన్ అమ్మోనియంను జపాన్‌కు చెందిన జెరా సంస్థకు సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఏపీలో ఉత్పత్తి చేసిన స్వచ్ఛ ఇంధనం మన పోర్టుల ద్వారా అంతర్జాతీయ మార్కెట్లకు ఎలా చేరగలదో చెప్పడానికి ఇది ఒక మంచి ఉదాహరణ. గ్రీన్ ఫ్యూయల్స్, క్లీన్ షిప్పింగ్, సస్టైనబుల్ పోర్ట్ డెవలప్ మెంట్ వంటి రంగాల్లో ఆసియాన్ దేశాలతో ఇలాంటి భాగస్వామ్యాలను మేం స్వాగతిస్తాం.

2028 నాటికి 5వేల మంది మారిటైం ప్రొఫెషనల్స్ టార్గెట్ : పెట్టుబడుల ద్వారా ఉద్యోగాల కల్పనే మాకు ముఖ్యం. 2028 నాటికి 5వేల మంది సముద్ర రంగ నిపుణులకు శిక్షణ ఇవ్వాలన్న లక్ష్యాన్ని ఏపీ మారిటైమ్ పాలసీ నిర్దేశించింది. షిప్ బిల్డింగ్, మెరైన్ ఇంజనీరింగ్, లాజిస్టిక్స్, మారిటైం టెక్నాలజీ వంటి రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా మన ఐటీఐలు, ఏయూ యూనివర్సిటీ, ఇతర విద్యాసంస్థలను సిద్ధం చేయాలనుకుంటున్నాం.

జువ్వలదిన్నె వద్ద మానవరహిత సముద్ర వ్యవస్థల అభివృద్ధి కోసం సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థతో కలిసి పనిచేస్తున్నాం. ఐఐటీ తిరుపతి, ఆంధ్ర విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో అక్కడ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ఆ సంస్థను ఆహ్వానించాం. ఈ సాంకేతికతలు సముద్ర భద్రతను, నౌకాశ్రయాల రక్షణను మెరుగుపరచడంతో పాటు మత్స్యకారులకు కూడా సహాయపడతాయి.

ఈ రంగాల్లో కలిసి పనిచేసేందుకు సిద్ధం : భారత్, ఆసియాన్ దేశాల మధ్య ఇప్పటికే బలమైన చారిత్రక, ఆర్థిక సంబంధాలు ఉన్నాయి. ఆ సంబంధాలను మరిన్ని వ్యాపార భాగస్వామ్యాలు, సాంకేతిక ప్రాజెక్టులుగా మార్చుకోవడానికి ఇదే సరైన సమయం. ఆసియాన్ దేశాలతో నాలుగు ప్రధాన రంగాల్లో కలిసి పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది. మొదటిది- సముద్ర అనుసంధానం: మెరుగైన నౌకాయాన మార్గాలు, పోర్టు లాజిస్టిక్స్ వ్యవస్థల అభివృద్ధి. రెండోది- సాంకేతికత: స్మార్ట్ పోర్టులు, ఏఐ, డిజిటల్ లాజిస్టిక్స్, ఓషన్ రోబోటిక్స్. మూడోది- గ్రీన్ ఎనర్జీ: స్వచ్ఛ ఇంధనాలు, సుస్థిర నౌకాయానం. నాలుగోది- నైపుణ్యాభివృద్ధి: మన విశ్వవిద్యాలయాలు, శిక్షణ సంస్థలు, పరిశ్రమల మధ్య భాగస్వామ్యాలు. ఏపీకి వచ్చి ఇక్కడి పోర్టులను సందర్శించాలని, పరిశ్రమల ప్రతినిధులను కలవాలని, మా సాంకేతిక వ్యవస్థలను పరిశీలించాలని, స్వయంగా ఇక్కడి అవకాశాలు తెలుసుకోవాలని ఆసియాన్ దేశాల వ్యాపార ప్రముఖులు, పరిశోధకులు, ప్రతినిధులను ఆహ్వానిస్తున్నా.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీ ప్రత్యేకత : సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకు సాగుతోంది. వేగవంతమైన నిర్ణయాలు, మెరుగైన సమన్వయం, పెట్టుబడి ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో వాస్తవ ప్రాజెక్టులుగా మార్చడంపై మేం దృష్టి సారించాం. సాంకేతికత, పెట్టుబడులు, వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే భాగస్వాములను మేం స్వాగతిస్తున్నాం. వారి ఆలోచనలను వాస్తవరూపంలోకి తీసుకురావడానికి కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. మన భాగస్వామ్యాన్ని కేవలం సమావేశాలు, ఒప్పందాలకే పరిమితం చేయవద్దు. కలిసి ఏదైనా గొప్పగా నిర్మిద్దాం.

ఆసియాన్ దేశాలతో శాశ్వత భాగస్వామ్యాల కోసం ఎదురుచూస్తున్నాం: బంగాళాఖాతం శతాబ్దాలుగా భారత్, ఆగ్నేయాసియా దేశాలను అనుసంధానిస్తోంది. నేడు వాణిజ్యం, సాంకేతికత, స్వచ్ఛ ఇంధనం, పెట్టుబడుల రంగాల్లో ఇది కొత్త అవకాశాలను అందిస్తోంది. విశాఖపట్నం ఇకకేవలం ఒక పోర్టు నగరం మాత్రమే కాదు. ఇది తూర్పు దేశాలకు భారతదేశ ముఖద్వారంగా అవతరిస్తోంది. వాణిజ్యం, సాంకేతికత, పెట్టుబడులు, వినూత్న ఆలోచనలకు ఒక ప్రధాన ముఖద్వారంగా ఎదుగుతోంది. ఈ ముఖ్యమైన సదస్సును నిర్వహించిన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, ఇండియా ఫౌండేషన్‌కు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఆసియాన్ దేశాలతో బలమైన, శాశ్వతమైన భాగస్వామ్యాలను నిర్మించుకోవడానికి ఏపీ ఎదురుచూస్తోంది. శతాబ్దాల క్రితం మన సముద్రాలు నాగరికతలను అనుసంధానించాయి. నేడు అవే సముద్రాలు ఆర్థిక వ్యవస్థలను అనుసంధానించగలవు, ఉద్యోగాలను సృష్టించగలవు, సుసంపన్నతను తీసుకురాగలవు. బంగాళాఖాతాన్ని కేవలం ఉమ్మడి సముద్రంగానే కాకుండా.. భారత్, ఆసియాన్ దేశాలకు ఉమ్మడి అవకాశాల వేదికగా మారుద్దామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు డా. రామ్ మాధవ్, ఇండియన్ నేవీ చీఫ్ అడ్మిరల్ కృష్ణస్వామినాథన్, భారత నావికాదళ మాజీ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠీతో పాటు వివిధ దేశాల రాయబారులు, ఆసియాన్ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేపాల్‌కు భారత్ భారీ భరోసా

(మొదటి పేజీ తరువాయి)

సంతకాలు చేశాయి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య నుంచి నేపాల్‌లోని జనక్‌పుర్ వరకు కొత్త రైలు సర్వీసును ఇద్దరు ప్రధానులు సంయుక్తంగా ప్రారంభించారు.

మౌలిక వసతులకు ఊతం : నేపాల్‌లో స్టార్టప్ ఇంక్యుబేటర్, ఐఐటీ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు మోదీ ప్రకటించారు. ఝాపా ప్రాంతంలో గ్రీన్ ఆయిల్ స్టోరేజ్ టెర్మినల్ నిర్మాణంతో పాటు మోతిహరీ పైప్‌లైన్ ప్రాజెక్టు, బన్బాసాలో ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు ఏర్పాటుకు ఒప్పందాలు కుదిరినట్లు తెలిపారు. మహాకాళి నదిపై వాహనాల రాకపోకలకు వీలుగా వంతెన నిర్మాణానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. రైలు, రోడ్డు అనుసంధాన ప్రాజెక్టులతో ఇరు దేశాల మధ్య రవాణా మరింత సులభతరం కానుంది.

ఎనిమిది రంగాల్లో భాగస్వామ్యం : బాలేంద్ర షా పర్యటన సందర్భంగా భారత్, నేపాల్ ఎనిమిది అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అంతరిక్ష సాంకేతికత, భద్రతా శిక్షణ, పౌర సేవల సామర్థ్య పెంపు, ఆరోగ్యం, సంప్రదాయ వైద్యం, పట్టణాభివృద్ధి, వ్యవసాయం తదితర రంగాల్లో సహకారానికి ఇవి దోహదపడనున్నాయి. అంతరిక్ష, సమాచార రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో, నేపాల్ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ మధ్య ఒప్పందం జరిగింది. దక్షిణాసియా ఉపగ్రహ సేవల వినియోగానికి శాట్‌కామ్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం దీని ప్రధాన లక్ష్యం.

ఆరోగ్యం.. వ్యవసాయానికి చేయూత : వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో సహకారానికి ఇరు దేశాల ఆరోగ్య మంత్రిత్వ శాఖల మధ్య ఒప్పందం కుదిరింది. ఆయుర్వేదం, ఇతర సంప్రదాయ వైద్య విధానాల అభివృద్ధికి మరో ఒప్పందం చేసుకున్నాయి. సుస్థిర పట్టణాభివృద్ధికి సాంకేతిక సహకారం, పశుసంపద, మత్స్య సంపద అభివృద్ధిపైనా అవగాహన కుదిరింది. ఆయా రంగాల్లో అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం పంచుకునేందుకు ఈ ఒప్పందాలు దోహదపడనున్నాయి.

వరద బాధితులకు అండగా.. : గత ఆగస్టులో నేపాల్‌లో సంభవించిన భారీ వరదల కారణంగా జరిగిన ప్రాణనష్టంపై మోదీ సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలు తిరిగి సాధారణ జీవితం గడిపేందుకు, కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు భారత్ అందించే సాయం ఉపయోగపడుతుందని చెప్పారు. భవిష్యత్తులో విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేలా నేపాల్ సామర్థ్యాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. భారత్, నేపాల్ మధ్య బంధం పొరుగు దేశాల సంబంధాలకు మాత్రమే పరిమితం కాదని, ఆత్మీయత, పరస్పర విశ్వాసంతో ముడిపడి ఉందని వివరించారు. ఒకరి ప్రగతిలో మరొకరు భాగస్వాములమని, కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తామని స్పష్టం చేశారు.

అయోధ్య-జనక్‌పుర్ మధ్య రైలు : ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య కంటోన్మెంట్ నుంచి నేపాల్‌లోని జనక్‌పుర్‌ధామ్ వరకు నడిచే సరియు--కమలా ఎక్స్‌ప్రెస్ వారపు రైలును మోదీ, బాలేంద్ర షా ప్రారంభించారు. ఈ రైలు సర్వీసుతో ఇరు దేశాల్లోని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రాంతాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. అయోధ్య, జనక్‌పుర్ మధ్య చారిత్రక, సాంస్కృతిక అనుబంధాలు మరింత బలపడనున్నాయి.

సంబంధాలకు కొత్త దిశ: బాలేంద్ర షా : భారత్‌తో చర్చలు విజయవంతంగా ముగిశాయని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా తెలిపారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఇరు దేశాల సంబంధాలను ఆధునిక అవసరాలకు అనుగుణంగా మరింత విస్తరించుకోవడమే తమ లక్ష్యమన్నారు. మౌలిక వసతుల ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపనలతో పాటు వివిధ రంగాల్లో కీలక ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ఈ భాగస్వామ్యంతో రైతులకు వ్యవసాయంలో పురోగతి, యువతకు ఉపాధి, విద్యార్థులకు కొత్త అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామికవేత్తలకు కొత్త మార్కెట్లు, పెట్టుబడులు, వ్యాపార విస్తరణకు మార్గాలు తెరుచుకుంటాయని పేర్కొన్నారు.

రోటీ-బేటీ బంధానికి మరింత బలం : అయోధ్య-జనక్‌పుర్ రైలు ప్రారంభోత్సవంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ భారత్, నేపాల్ మధ్య సంబంధాలు శతాబ్దాల చరిత్ర కలిగినవని చెప్పారు. విశ్వాసం, ఉమ్మడి నదులు, కుటుంబ అనుబంధాలపై ఈ బంధం ఆధారపడి ఉందన్నారు. సంప్రదాయ రోటీ-బేటీ సంబంధాన్ని ప్రస్తావించారు. ఈ రైలు ఉత్తర్‌ప్రదేశ్, బిహార్‌లోని గోరఖ్‌పుర్, బస్తీ, రక్సౌల్, సీతామర్హి, మధుబని, జయనగర్ తదితర ప్రాంతాలను కలుపుతుందని తెలిపారు. దీంతో మతపరమైన సందర్శనలు, కుటుంబ సభ్యుల కలయికలు, ఇతర అవసరాల కోసం ప్రయాణించే వారికి మరింత సౌకర్యం కలగనుంది.

ఖర్చుల లెక్కలు చెప్పాల్సిందే



(మొదటి పేజీ తరువాయి)

వ్యయానికి సంబంధించిన తుది వివరాలను జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నిర్దేశిత నమూనాలు, మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు.

వ్యయ వివరాల సమర్పణకు గడువులు : 99 పట్టణ స్థానిక సంస్థల అభ్యర్థులు: డిసెంబరు 18, 2026. చీరాల మున్సిపాలిటీ అభ్యర్థులు: డిసెంబరు 21, 2026.

నిర్ణీత గడువులోగా ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఓటమి చెందిన అభ్యర్థులు వివరాలు సమర్పించకపోతే మూడేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు పడుతుందని తెలిపారు. ఎన్నికైన అభ్యర్థులు వ్యయ వివరాలు సమర్పించకపోతే తమ పదవులను కోల్పోవడంతో పాటు మూడేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులవుతారని స్పష్టం చేశారు. ఈ విషయంపై అభ్యర్థులకు స్థానిక పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా అధికారులకు సూచించారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల వ్యయ వివరాలను సేకరించే బాధ్యతను సంబంధిత మున్సిపల్ కమిషనర్లు చేపట్టాలని ఆదేశించారు. గెలిచిన, ఓడిన అభ్యర్థులందరూ గడువులోగా తమ ఎన్నికల వ్యయ వివరాలను సమర్పించాలని అనిల్ చంద్ర పునేఠా విజ్ఞప్తి చేశారు.

కార్పొరేషన్లలో కొత్త పాలకవర్గాలు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం డిప్యూటీ మేయర్ల ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. పలు కార్పొరేషన్లలో ఈ పదవులకు ఒకే నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. నూతన పాలకవర్గాల పదవీకాలం ఐదేళ్లపాటు కొనసాగనుంది.

విజయవాడలో వంగవీటి రాధా : విజయవాడ నగరపాలక సంస్థ మేయర్‌గా జనసేన నేత వంగవీటి రాధాకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. వీఎంసీ కార్యాలయంలో అభిమానులు, కూటమి కార్యకర్తల సమక్షంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం 86 వార్డుల కార్పొరేటర్లు ప్రమాణం చేశారు. డిప్యూటీ మేయర్‌గా 12వ వార్డు కార్పొరేటర్ చెన్నుపాటి కాంతిశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి వెంకటేశ్వరరావు ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా, నాలుగో డివిజన్ కార్పొరేటర్ దేవానంద్ బలపరిచారు. ఎన్నికల అధికారి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఆమె ఎన్నికను ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేశారు.

విజయనగరంలో భార్గవి బాధ్యతల స్వీకారం : విజయనగరం నగరపాలక సంస్థ మేయర్‌గా అవనాపు భార్గవి, డిప్యూటీ మేయర్‌గా ప్రసాదుల రజని బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారానికి ముందు ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతో కలిసి భార్గవి భారీ ర్యాలీగా కార్యాలయానికి చేరుకున్నారు. ఎన్నికల పరిశీలకుడు తేజ్ భరత్ పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో కలెక్టర్ ఎస్. రాంసుందర్‌రెడ్డి నూతన పాలకవర్గంతో ప్రమాణం చేయించారు. 25వ వార్డు కార్పొరేటర్ ప్రసాదుల రజని డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఏలూరులో కొలువుదీరిన కౌన్సిల్ : ఏలూరు నగరపాలక సంస్థలో 62 మంది కార్పొరేటర్లతో నూతన కౌన్సిల్ కొలువుదీరింది. మేయర్‌గా రెడ్డి అప్పలనాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా కలెక్టర్ మేయర్, కార్పొరేటర్లతో ప్రమాణం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి



రాధాకృష్ణయ్య, కార్పొరేటర్లు మేయర్‌ను ఘనంగా సన్మానించారు.

మచిలీపట్నంలో అబీదా ప్రమాణం : మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్‌గా అబ్దుల్ అబీదా ప్రమాణ స్వీకారం చేశారు. కలెక్టర్ డీకే బాలాజీ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో 60 మంది కార్పొరేటర్లు ప్రమాణం చేశారు. అనంతరం కొట్టె వెంకటరావు డిప్యూటీ మేయర్‌గా

ఎన్వీడియా సీఈఓగా మళ్లీ జెన్సన్

వాషింగ్టన్: ఎన్వీడియా సహ వ్యవస్థాపకుడు జెన్సన్ హువాంగ్ తిరిగి ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా బాధ్యతలు చేపట్టారు. నవంబరు 12న పదవికి రాజీనామా చేసిన ఆయనను కేవలం 11 రోజుల వ్యవధిలోనే కంపెనీ బోర్డు తిరిగి నియమించింది. సంస్థ, ఉద్యోగులు, భాగస్వాములు, వినియోగదారులు, వాటాదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు కొత్త చైర్మన్ హార్వీ జోన్స్ ప్రకటించారు.

హువాంగ్ నాయకత్వ సామర్థ్యం, పారదర్శకతపై బోర్డు పూర్తి విశ్వాసం వ్యక్తం చేసిందని ఆయన తెలిపారు. పునర్నియామక నిర్ణయానికి ముందు అమెరికా ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు వెల్లడించారు. బోర్డు నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమర్థించారు.

ఇటీవల వ్యక్తిగత సంబంధాలపై ఆరోపణలు, చైనాతో సంబంధాల అంశంపై వివాదాలు తలెత్తడంతో హువాంగ్ రాజీనామా చేసినట్లు సమాచారం. కృత్రిమ మేధ (ఏఐ) రంగానికి కీలకమైన చిప్‌లను తయారు చేస్తున్న ఎన్వీడియా ప్రపంచ జీపీయూ మార్కెట్‌లో సుమారు 90 శాతం వాటా కలిగి ఉంది. గత ఏడాది నాలుగు లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువను అధిగమించిన తొలి సంస్థగా కూడా రికార్డు సృష్టించింది.

ఆసియాలో భారత్ సత్తా.. మూడో స్థానం పటిష్ఠం

(మొదటి పేజీ తరువాయి)

రక్షణ సహకారం, సాంస్కృతిక విస్తరణ, భవిష్యత్ వనరుల విషయంలో గణనీయమైన పురోగతి సాధించింది. దీంతో 2026 సంవత్సరానికి భారత్ మొత్తం శక్తి స్కోరు 40.5 పాయింట్లకు చేరింది. లోవీ ఇన్‌స్టిట్యూట్ తాజాగా విడుదల చేసిన 'ఆసియా పవర్ ఇండెక్స్-2026' నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ జాబితాలో అమెరికా, చైనా తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

భారత్ ఆర్థిక సామర్థ్య స్కోరు 26.4 పాయింట్లకు తగ్గినప్పటికీ.. ఈ విభాగంలో మూడో స్థానాన్ని నిలబెట్టుకుంది. రూపాయి విలువ క్షీణించడం, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ఆర్థిక అంచనా విధానాల్లో మార్పులు ఇందుకు కొంత కారణమని నివేదిక విశ్లేషించింది. విదేశాలకు వెళ్లే పెట్టుబడుల్లో దాదాపు 20 బిలియన్ డాలర్ల తగ్గుదల కూడా ప్రభావం చూపినట్లు పేర్కొంది. మరోవైపు భవిష్యత్ వనరుల విభాగంలో భారత్ స్కోరు 56.2 పాయింట్లకు పెరిగింది. ఇది దేశ భవిష్యత్ ఆర్థిక అవకాశాలపై సానుకూల అంచనాలను సూచిస్తోంది.

భారత్‌కు దౌత్యపరమైన ప్రభావం అత్యంత బలమైన అంశంగా నిలిచింది. ఈ విభాగంలో 70.3 పాయింట్లు సాధించింది. ప్రాంతీయ నాయకత్వంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రభావం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఆసియా ప్రాంతీయ నాయకుల జాబితాలో ఆయన మూడు స్థానాలు మెరుగుపరుచుకుని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తర్వాత రెండో స్థానానికి చేరారు.

ప్రాంతీయ వాణిజ్యం, పెట్టుబడి సంబంధాల్లో స్థిరత్వంతో ఆర్థిక సంబంధాల విభాగంలో భారత్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఏడో స్థానానికి చేరింది. ఆగ్నేయాసియా దేశాలకు బ్రహ్మోస్ క్షిపణుల విక్రయాలు, రక్షణ ఒప్పందాల విస్తరణతో రక్షణ నెట్‌వర్క్ స్కోరు 18.6 పాయింట్లకు పెరిగింది. ఈ విభాగంలో భారత్ తొమ్మిదో స్థానంలో నిలిచింది. సాంస్కృతిక ప్రచారం, సమాచార మార్పిడి, ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడటంతో సాంస్కృతిక ప్రభావ స్కోరు 43.8 పాయింట్లకు చేరింది.

2023 తర్వాత తొలిసారిగా తన వనరుల సామర్థ్యానికి, ఆసియాలో చూపుతున్న ప్రభావానికి మధ్య అంతరాన్ని భారత్ తగ్గించుకోగలిగిందని నివేదిక తెలిపింది. భవిష్యత్ వనరుల విషయంలో సాధించిన పురోగతి ప్రాంతీయ ప్రభావాన్ని మరింత విస్తరించేందుకు దోహదపడుతుందని అంచనా వేసింది. అయితే మొత్తం శక్తి విషయంలో చైనా భారత్ కంటే 80 శాతం అధికంగా ఉందని స్పష్టం చేసింది.

2026 ఆసియా పవర్ ఇండెక్స్‌లో 27 దేశాలు, భూభాగాలను ఎనిమిది ప్రధాన కొలమానాలు, 131 సూచికల ఆధారంగా అంచనా వేశారు. ఆర్థిక, సైనిక సామర్థ్యాలు, దేశాల స్థిరత్వం, దౌత్య ప్రభావం, ఆర్థిక సంబంధాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ విశ్లేషణలో భారత్ తన ప్రాంతీయ శక్తిని మరింత విస్తరించుకుంటున్నట్లు నివేదిక వెల్లడించింది.

డిసెంబరు 22న ఎస్.ఐ.ఆర్ తుది జాబితా ప్రకటన



గుంటూరు, నవంబర్ 23(జర్నలిస్ట్ ఫైల్):ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్.ఐ.ఆర్)లో భాగంగా తుది జాబితాను డిసెంబరు 22న విడుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి యం సాయికాంత్ వర్మ తెలిపారు.

సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. గుంటూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సి యం సాయికాంత్ వర్మ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి పాల్గొన్నారు. ఎస్ ఐ ఆర్, ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికల గురించి సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారం ఇంకా అందించని ఆబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్, డిసీజ్డ్ (ఏ,ఎస్,డి,డి) జాబితాలో ఉన్నవారు నవంబరు 30వ తేదీ లోపు సమర్పించాలన్నారు. కొత్తవారి నుండి తీసుకోవడం జరగదని స్పష్టం చేశారు. డిసెంబరు 10వ తేదీ లోగా విచారణలు పూర్తి చేసి అర్హులను జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు.

ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఓటరుకు డిసెంబరు 23 నుండి జనవరి 12 వరకు మరో అవకాశం: ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికలకు సంబంధించి ఓటరుగా నమోదు కావడానికి డిసెంబరు 23 నుండి జనవరి 12 వరకు మరో అవకాశం ఉంటుందని గుంటూరు - కృష్ణా ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఇ.ఆర్.ఓ మరియు జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. పూర్వ గుంటూరు, కృష్ణా జిల్లాలలో పనిచేస్తున్న ఉన్నత పాఠశాల మరియు ఆపై స్థాయిలో బోధనలో ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులన్నారు. భారత ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు స్థానిక నివాసం ఉన్నప్పుడు మాత్రమే ఓటరుగా అర్హులుగా పరిగణింపడం జరుగుతుందని స్పష్టం చేశారు. 2026 నవంబరు 1వ తేదీకి ముందు ఆరు సంవత్సరాల నుండి వృత్తిలో కొనసాగాలని అందులో కనీసం మూడు సంవత్సరాల పాటు ఉన్నత పాఠశాల, ఆపై స్థాయిలో బోధన అనుభవం ఉండాలని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు అర్హత కలిగి ఉంటారని, వారికి జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఓ), కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ నిర్ధారణ చేయాలని వివరించారు. ఓటరుగా ఆన్లైన్ ద్వారా నమోదు కావచ్చునని లేదా ఫారం 19 పూర్తి చేసి ఏ.ఈ.ఆర్.వోలు ఉన్న స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లకు సమర్పించవచ్చని తెలిపారు.

మందుల కొరతకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

చోటుచేసుకున్న లోపాలపై కాగ్ నివేదిక చేసిన సూచనల ఆధారంగా ఈ మార్పులు చేపట్టినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

ఈ ఏడాది జూలై 24న మందుల కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్షలో మంత్రి ఆరు నెలల అవసరాలకు అనుగుణంగా మందులు, సర్జికల్స్ సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా వచ్చే ఏడాది జనవరి నుంచి జూన్ వరకు అవసరమైన మందులు, సర్జికల్స్ కొనుగోలు ప్రక్రియను ఏపీఎంఎస్ఐడీసీ ఈ నెల 10న ప్రారంభించింది. సుమారు రూ. 275 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రక్రియను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఆసుపత్రుల వాస్తవ అవసరాలను ముందుగానే అంచనా వేసి కొనుగోళ్ల చేపట్టడం ద్వారా సరఫరాలో జాప్యాన్ని నివారించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

కాగ్ నివేదికతో గత లోపాలు వెలుగులోకి : గత ప్రభుత్వ హయాంలో మందులు, వైద్య పరికరాల కొనుగోళ్లలో చోటుచేసుకున్న లోపాలపై 2018-22 మధ్య కాలానికి సంబంధించిన కాగ్ నివేదికను వైద్యారోగ్య శాఖ సమగ్రంగా పరిశీలించింది. ఆసుపత్రుల వాస్తవ అవసరాలకు అనుగుణంగా కాకుండా, అందుబాటులో ఉన్న బడ్జెట్ ఆధారంగా కొనుగోలు ప్రతిపాదనలు రూపొందించడం వల్ల మందుల అవసరాలకు, సరఫరాకు మధ్య భారీ వ్యత్యాసం ఏర్పడినట్లు నివేదికలో పేర్కొన్న అంశాలను మంత్రి ప్రస్తావించారు.

600కు పైగా అవసరమైన, అదనపు మందుల జాబితాలో కేవలం 1.55 శాతం మందులను మాత్రమే పూర్తిస్థాయి అవసరాలకు అనుగుణంగా సరఫరా చేసినట్లు కాగ్ నివేదిక వెల్లడించిందని తెలిపారు. సుమారు ఆరు శాతం మందులను అసలు సరఫరా చేయలేదని, మిగిలిన వాటిలోనూ 69 నుంచి 88 శాతం మేర మాత్రమే సరఫరా జరిగిందని పేర్కొన్నారు. అలాగే 372 రకాల సర్జికల్స్‌లో కేవలం 1.05 శాతం మాత్రమే పూర్తి అవసరాలకు సరిపడా అందించగా, ఎనిమిది శాతం సర్జికల్స్ అసలు సరఫరా కాలేదని నివేదికలో వెల్లడైనట్లు వివరించారు.

మందులు, సర్జికల్స్ కొనుగోలుకు బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో రూ. 391 కోట్లు గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వినియోగం కాకుండా మిగిలిపోయాయని మంత్రి పేర్కొన్నారు. ఆసుపత్రుల స్థానిక అవసరాలకు అనుగుణంగా అత్యవసర మందులు కొనుగోలు చేసేందుకు తగిన నిధులు కేటాయించకపోవడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు.

పలు ఆసుపత్రుల్లో మందుల నిల్వల నిర్వహణలోనూ లోపాలు : కాగ్ నివేదిక ప్రకారం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 45 నుంచి 66 రకాల మందులకు నిల్వలు నిర్వహించలేదు. శ్రీకాకుళం జీజీహెచ్‌లో ఈ సంఖ్య 73 నుంచి 113 వరకు ఉండగా, నెల్లూరు జీజీహెచ్‌లో 32 నుంచి 60 రకాల మందులకు నిల్వలు లేవని నివేదికలో పేర్కొన్నట్లు మంత్రి వివరించారు. ఈ విషయాలను గత ప్రభుత్వం అంగీకరించి, భవిష్యత్తులో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాగ్ నివేదిక ప్రస్తావించిందన్నారు.

వైద్య పరికరాల కొనుగోళ్లలోనూ ప్రణాళికాబద్ధమైన అంచనాలు లేకపోవడంతో పలు పరికరాలు నిరుపయోగంగా మిగిలిపోయాయని మంత్రి తెలిపారు. నిర్దిష్ట కాలానికి రేట్ కాంట్రాక్టు విధానంలో కొనుగోళ్లు జరపాల్సి ఉండగా, గత ప్రభుత్వం ఇష్టానుసారంగా టెండర్ల ద్వారా పరికరాలను కొనుగోలు చేసిందని కాగ్ నివేదిక ఎత్తిచూపినట్లు పేర్కొన్నారు.

లోపాల పునరావృతానికి తావులేకుండా చర్యలు : మందుల కొనుగోలు, సరఫరాలో గతంలో చోటుచేసుకున్న లోపాలు పునరావృతం కాకుండా పటిష్టమైన, సమగ్ర విధానాన్ని రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఆరు నెలల అవసరాలకు అనుగుణంగా ముందస్తు కొనుగోళ్లు చేపట్టడంతో పాటు, ఆసుపత్రుల వారీగా వాస్తవ అవసరాలను గుర్తించి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన మందులు, సర్జికల్స్ సకాలంలో అందుబాటులో ఉంచడం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే నూతన విధానం ప్రధాన లక్ష్యమని వైద్యారోగ్య శాఖ వర్గాలు వెల్లడించాయి.



కూటమి పాలనలో పల్లెల్లో అభివృద్ధి

- **టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్**
- **పంచాయతీ ఎన్నికల్లో కూటమి మద్దతుదారులను గెలిపించాలని విజ్ఞప్తి**
- **గత వైసీపీ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శ**



మంగళగిరి,నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ అన్నారు. ఈ నెల 26, 29 తేదీలతో పాటు డిసెంబరు 2న మూడు విడతలుగా జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైందని రాజేష్ ఆరోపించారు. కేంద్ర ఆర్థిక సంఘం ద్వారా వచ్చిన సుమారు రూ. 9 వేల కోట్ల నిధులను అప్పటి ప్రభుత్వం దారి మళ్లించిందని, నిధులు విడుదల చేయాలని కోరిన సొంత పార్టీ ప్రజాప్రతినిధులు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం నుంచి రావాల్సిన రూ. 4,200 కోట్ల ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు విడుదల చేసినట్లు తెలిపారు. పల్లె పండుగ 1.0, 2.0 కార్యక్రమాల ద్వారా పనులు చేపట్టామని, పల్లె పండుగ 3.0 కింద మరో రూ. 11 వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. మొత్తంగా సుమారు రూ. 32 వేల కోట్లతో గ్రామీణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.

గత ఐదేళ్లలో 880 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు మాత్రమే నిర్మించారని, కూటమి ప్రభుత్వం వచ్చాక 12,500 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 19,100 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించినట్లు పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలోనూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం రెండేళ్లలో ఉల్లి, పొగాకు, కోకో, మామిడి రైతులకు మద్దతుగా రూ. 1,200 కోట్లు ఖర్చు చేసిందన్నారు. చెత్త పన్నును రద్దు చేసి, రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల టన్నుల చెత్తను తొలగించినట్లు తెలిపారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి, రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన 33 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశామని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులపై గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ. 22 వేల కోట్లు ఖర్చు చేయగా, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రూ. 24 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రానున్న మూడేళ్లలో రూ. 39 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.

పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరగకపోయినా, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఓటర్లు నిర్ణయం తీసుకోవాలని రాజేష్ కోరారు. వైసీపీ అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకుని ఏకగ్రీవాలకు సహకరిస్తే మైనర్ పంచాయతీలకు రూ. 15 లక్షలు, మధ్యస్థ పంచాయతీలకు రూ. 25 లక్షలు, మేజర్ పంచాయతీలకు రూ. 50 లక్షల ప్రోత్సాహకాలు అందుతాయని పేర్కొన్నారు. గతంలో ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పట్ల తమ ప్రభుత్వం వివక్ష చూపకుండా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిందని చెప్పారు. గ్రామాల భవిష్యత్తు, ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా కూటమి మద్దతుదారులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ముగ్గురు దొంగల అరెస్ట్



- **పగటిపూట తాళం వేసిన ఇళ్లే టార్గెట్..**
- **రూ.12.50 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**
- **రూ.7 లక్షల నగదు, బంగారు, వెండి ఆభరణాలు రికవరీ**

గుంటూరు, నవంబర్ 23(జర్నలిస్ట్ ఫైల్): పగటిపూట తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను గుంటూరు జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 7 లక్షల నగదుతో పాటు బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ రూ. 12.50 లక్షలుగా పోలీసులు వెల్లడించారు.

కాకుమాను మండలం గరికపాడుకు చెందిన షేక్ మస్తాన్ (67), ఆయన భార్య వ్యవసాయ పనులకు వెళ్లిన సమయంలో ఈ చోరీ జరిగింది. సెప్టెంబరు 26న ఉదయం ఇంటికి తాళం వేసి పొలానికి వెళ్లిన మస్తాన్ మధ్యాహ్నం తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. లోపల బీరువా, లాకర్ తెరిచి ఉండటాన్ని గమనించారు. అందులో భద్రపరిచిన రూ. 11.20 లక్షల నగదు, మూడు శవర్ల బంగారు నల్లపూసల గొలుసు, రెండు శవర్ల బంగారు చెవికమ్మలు, రెండు జతల వెండి పట్టీలు, వెండి చైను చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కాకుమాను పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు గుంటూరు సౌత్ సబ్ డివిజన్ డీఎస్పీ జి. పూర్ణచంద్రరావు పర్యవేక్షణలో ప్రత్తిపాడు సీఐ పి. సుబ్బారావు, కాకుమాను ఎస్ఐ బి. హరికృష్ణ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల దృశ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితులను గుర్తించారు.

ఈ క్రమంలో ప్రధాన నిందితుడు కొండపల్లి వెంకటేష్‌ను నవంబరు 23న ఉదయం 11.45 గంటలకు గరికపాడు-బీకే పాలెం గ్రామాల మధ్య అరెస్టు చేశారు. అతడి నేరాంగీకారం ఆధారంగా మరో ఇద్దరు నిందితులు వావిలాల సాయిబాబు, రంగిశెట్టి శ్రీనివాసరావులను అదే రోజు మధ్యాహ్నం 2.45 గంటలకు గరికపాడులోని ఓ ఇంటి పై అంతస్తులో అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 7 లక్షల నగదు, బంగారు నల్లపూసల గొలుసు, రెండు జతల బంగారు కమ్మలు, రెండు జతల వెండి పట్టీలు, వెండి చైనును స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల విచారణలో నిందితులు పగటిపూట తాళం వేసి ఉన్న ఇళ్లను రెక్కీ చేసి చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. వ్యక్తిగత అవసరాలు, విలాసాల కోసం డబ్బు అవసరమై ఈ నేరాలకు పాల్పడినట్లు గుర్తించారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను కరిగించి బంగారు దుకాణాల్లో మార్చుకునే ప్రయత్నం చేస్తున్నట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. గతంలో ప్రకాశం జిల్లా మార్కూరు, పల్నాడు జిల్లా నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ వీరిపై చోరీ కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు.

కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన డీఎస్పీ జి. పూర్ణచంద్రరావు, సీఐ పి. సుబ్బారావు, ఎస్ఐ బి. హరికృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు కె. చిరంజీవి, జె.జె. నరసింహారావు, కానిస్టేబుళ్లు ఎ. శ్రీకాంత్, ఎం. అశోక్, టి. శ్యాంసన్, ఎస్. శ్రీను, పి. ప్రసాదరావు, ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల పర్వం

- **బ్రహ్మంగారిమఠం మండలంలో మూడో రోజు నామినేషన్ల జోరు.**
- **112 సర్పంచ్, 238 వార్డు నామినేషన్లు**



బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్):. గ్రామపంచాయతీ ఎన్నికలు - 2026 కు సంబంధించి బ్రహ్మంగారిమఠం మండలంలో మూడో రోజు నామినేషన్ల ప్రక్రియ మరింత జోరుగా సాగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెల్లడించిన ప్రొఫార్మా-2 నివేదిక ప్రకారం, మూడో రోజు ఒక్కరోజే లి54 సర్పంచ్ నామినేషన్లు, 119 వార్డు సభ్యుల నామినేషన్లులి దాఖలయ్యాయి.

మూడు రోజులు కలిపి మండలంలోని 11 గ్రామ పంచాయతీలకు మొత్తం లి112 సర్పంచ్ నామినేషన్లు, 238 వార్డు నామినేషన్లులి దాఖలైనట్లు అధికారులు తెలిపారు.

పంచాయతీల వారీగా మొత్తం నామినేషన్లు (మూడు రోజులు కలిపి):

సోమిరెడ్డిపల్లె: 19 సర్పంచ్, 46 వార్డు
రేకలకుంట: 8 సర్పంచ్, 12 వార్డు
నాగిశెట్టిపల్లె: 10 సర్పంచ్, 19 వార్డు
దిరసవంచ: 18 సర్పంచ్, 24 వార్డు
డి. నేలటూరు: 8 సర్పంచ్, 19 వార్డు
మల్లెపల్లె: 11 సర్పంచ్, 27 వార్డు
తోట్లపల్లె: 2 సర్పంచ్, 10 వార్డు
పలుగురాళ్లపల్లె: 13 సర్పంచ్, 24 వార్డు
టి. చౌడవరిపల్లె: 7 సర్పంచ్, 28 వార్డు
ముడమాల: 3 సర్పంచ్, 10 వార్డు
గొడ్లవీడు: 13 సర్పంచ్, 19 వార్డు

మూడో రోజు దిరసవంచలో అత్యధికంగా 10 సర్పంచ్ నామినేషన్లు, సోమిరెడ్డిపల్లెలో 9 సర్పంచ్ నామినేషన్లు దాఖలు కాగా, దిరసవంచలోనే అత్యధికంగా 23 వార్డు నామినేషన్లు దాఖలయ్యాయి.

నామినేషన్ల గడువు ముగిసేలోపు మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

గుంటూరు సమగ్రాభివృద్ధికి నవశకం

- **తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**
- **ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు**
- **కోలాహలంగా మేయర్ లక్ష్మీఅపర్ణ, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం**
- **మేయర్ కు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక అభినందనలు**



గుంటూరు, నవంబర్ 23(జర్నలిస్ట్ ఫైల్):గుంటూరు నగరపాలక సంస్థ నూతన మేయర్‌గా కోవెలమూడి లక్ష్మీఅపర్ణ పదవీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అత్యంత కోలాహలంగా జరిగింది. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి కొత్తగా ఎన్నికైన డివిజన్ కార్పొరేటర్లు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ బయలుదేరారు. బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలోనే గుంటూరు నగరం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన మైనారిటీల సంక్షేమానికి, ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. తూర్పు నియోజకవర్గంలోని మైనారిటీ ప్రాంతాలతోపాటు నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణకు నూతన మేయర్ కోవెలమూడి లక్ష్మీఅపర్ణ సారథ్యంలో ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తామని అన్నారు.

పండుగలా కదిలారు : పార్టీ శ్రేణుల నినాదాలు, దప్పు వాయిద్యాల నడుమ భారీ ప్రదర్శనగా బయలుదేరిన ఎమ్మెల్యే నసీర్, తూర్పు నియోజకవర్గ కార్పొరేటర్లు గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ లక్ష్మీఅపర్ణకు ఎమ్మెల్యే నసీర్ పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

24 సాయంత్రం నుండి మద్యం దుకాణాలు బంద్

- **పోలింగ్, కౌంటింగ్ ల సందర్భంగా దుకాణాలు బంద్**

గుంటూరు, నవంబర్ 23(జర్నలిస్ట్ ఫైల్): మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ, పొన్నూరు మున్సిపాలిటీలో నవంబర్ 26వ తేదీన పోలింగ్ జరుగుతున్నేపథ్యంలో ఆయా పరిధిలో మద్యం దుకాణాలలో ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి విక్రయాలు నిలుపుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగర పాలక సంస్థల చట్టం 1955, రాష్ట్ర పురపాల చట్టం 1965 లలో గల నిబంధనల మేరకు విక్రయాలు నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు.

నవంబరు 30వ తేదీన కౌంటింగ్ ఉన్నందున, 48 గంటల ముందు నుండి మద్యం విక్రయాలు చేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల నిబంధనలు, సంబంధిత చట్టాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

పంచాయతీ ఎన్నికలకు నవంబరు 27 నుండి మద్యం దుకాణాలు బంద్

నవంబరు 29, డిసెంబరు 2వ తేదీన పంచాయతీ పోలింగ్ జరుగుతున్నందున పోలింగ్ ప్రక్రియ ముగిసే 48 గంటల ముందు నుండి మద్యం దుకాణాలు విక్రయాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు.

విద్యుత్ ఘాతానికి బలైన కోడెదూడ

● ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విషాదం.. రైతుకు రూ.80 వేల నష్టం



మంథని, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామంలో విద్యుత్ ప్రమాదం ఓ రైతుకు తీరని నష్టాన్ని మిగిల్చింది. గ్రామానికి చెందిన దాసరి ధర్మేందర్‌కు చెందిన కోడెదూడ శనివారం ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. నారమళ్ల అన్వేష్ పొలం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కింద మేత మేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయింది. మృతి చెందిన కోడెదూడ విలువ సుమారు రూ.70 వేల నుంచి రూ.80 వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య, విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను పరిశీలించారు. పశువును కోల్పోవడంతో ఆర్థికంగా నష్టపోయిన తనను ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని రైతు ధర్మేందర్ కోరారు.

భద్రాచలంలో మహర్షి వాల్మీకి ఆలయం నిర్మించాలి.

● దేవస్థానం ఈవోకు వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప వినతి.



భద్రాద్రి కొత్తగూడెం, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) :భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన ప్రాంగణంలో ఆదికవి మహర్షి వాల్మీకి ఆలయాన్ని నిర్మించి, ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని తెలంగాణ రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప కోరారు.భద్రాచలంలో ఆదివారం నిర్వహించిన వాల్మీకి బోయల కార్తీక వనభోజనాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయి వాల్మీకి బోయ నాయకులు, సామాజికవర్గ ప్రతినిధులతో కలిసి దేవస్థాన కార్యనిర్వహణాధికారి దామోదర్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు.రామాయణ మహాకావ్యాన్ని రచించిన ఆదికవి మహర్షి వాల్మీకికి భద్రాచలం పుణ్యక్షేత్రంలో సముచిత స్థానం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. దేశం నలుమూలల నుంచి భద్రాచలాన్ని సందర్శించే భక్తులకు మహర్షి వాల్మీకి చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టతను తెలియజేసేలా ఆలయ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ ప్రతిపాదనను దేవస్థాన అధికారులు, పాలక మండలి పరిశీలించి ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపనకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మైన్స్ డైరెక్టర్ వీడీ రాజగోపాల్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బి. కృష్ణమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటరమణ, రాష్ట్ర నాయకుడు జి. వెంకటరమణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ఎం. వెంకన్న, శ్రీనివాస్, సతీష్ తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు, వాల్మీకి బోయ సామాజికవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.భద్రాచలంలో మహర్షి వాల్మీకి ఆలయ నిర్మాణం జరిగితే వాల్మీకి బోయ సమాజానికే కాకుండా భక్తులందరికీ గర్వకారణంగా నిలుస్తుందని వారు ఆకాంక్షించారు.

ఇందూరుకు చేరుకున్న అయ్యప్ప ప్రచార రథం..


● స్వాగతం పలికిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ....



నిజామాబాద్, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : భాగ్యనగరంలో డిసెంబర్ 12న నిర్వహించే అయ్యప్ప కోటి నామార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు.కార్యక్రమానికి సంబంధించిన ప్రచార రథం ఆదివారం ఇందూరుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రతి అయ్యప్ప స్వామి కార్యక్రమానికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.అయ్యప్ప స్వామి నామాన్ని కోటి సార్లు జపించే బృహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమమని పేర్కొన్నారు.మాలధారణ చేసిన ప్రతి అయ్యప్ప స్వామికి మంచి అవకాశం అన్నారు.ఇందూరు నుంచి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రచార రథంతో పాటు పాదయాత్ర చేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ మఠం పవన్,ఆగమయ్య గురుస్వామి,పాళ్ళి రాజేందర్,రాజేష్ స్వామి,అయ్యప్ప సేవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల అన్నప్రసాద మండపానికి రూ.40 వేల విరాళం

● దాత రోల్లు తిరుపతయ్య గౌడ్ కుటుంబానికి అయ్యప్ప సేవా సమితి ఘన సన్మానం



కేశంపేట, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) :

శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ నిర్వహించేందుకు ఏర్పాటు చేయనున్న అన్నప్రసాద మండపం నిర్మాణానికి రోల్లు తిరుపతయ్య గౌడ్ రూ.40 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కేశంపేట అయ్యప్ప సేవా సమితి తరపున మండల సేవా సమితి అధ్యక్షుడు కే. శ్రీకాంత్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే. శ్రీకాంత్ రెడ్డి, బండ జగదీశ్వర్ రెడ్డి, వీరమల్ల సంతోష్ కుమార్ గుప్తా, అవుల యాదగిరి యాదవ్, గోపాల్ యాదవ్, పిల్లి అమరేష్ యాదవ్‌తో పాటు మండలానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. దాత కుటుంబానికి సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నార్సింగి సుపత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్.



రాజేంద్రనగర్, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) :నార్సింగి ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్,ఉషా అక్క,మాజీ కౌన్సిలర్ నరేష్,మాజీ కౌన్సిలర్,మాజీ ఎంపీటీసీ సాయిరాం ముదిరాజ్,ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. చిన్నారుల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం—పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.

బలగాననాథుని కమిటి ఆధ్వర్యంలో మాతృశ్రీ నగర్ కాలని లొ 9 వ కార్తీక వనభోజన కార్యక్రమం..

● రాష్ట్ర సీనియర్ నాయకులు మువ్వ సత్యనారాయణ తో కలసి పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్..



శేరిలింగంపల్లి, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) :

మాతృశ్రీ నగర్ కాలని బాలగణనాథుని కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు పాకల పాటి శ్రీనివాస్ సమక్షంలో 9 వ కార్తీక మాస వనభోజనాల కార్యక్రమం లొ వనపూజ, బలగననాథుని పూజ, పార్వతి పరమేశ్వరుని పూజ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు మువ్వ సత్యనారాయణ, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్, కావూరి అనిల్, వెంకట్, రావిళ్ల శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ,పవిత్ర మైన కార్తీక మాసం లో ఉసిరి చెట్టు పూజ, అలాగే అందరూ కలిసి చక్కని చెట్లు, ప్రకృతి ఒడి లో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

తమిళనాడుకు చేరుకున్న ఇందూరు అయ్యప్ప స్వాముల పాదయాత్ర...

● నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 నేటి శుభోదయ



నిజామాబాద్, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) :

ఇందూరు నుంచి శబరిమల వరకు అక్టోబర్ లో ప్రారంభించిన అయ్యప్ప స్వాముల పాదయాత్ర ఆదివారం తమిళనాడుకు చేరుకుంది.ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ స్వాములందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఎలాంటి ఆటంకం లేకుండా శబరిమల వరకు విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.ఇందూరు శ్రీధర్మశాస్త్ర పాదయాత్రను జ్ఞానేశ్వర్ గురుస్వామి నేతృత్వంలో కొనసాగుతుంది.మొత్తం 40 మంది అయ్యప్ప స్వాముల బృందం ఇప్పటి వరకు సుమారు 850 కిలోమీటర్లు నడిచారు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాలను దాటుకొని తమిళనాడులోకి ప్రవేశించారు.పాదయాత్రలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ,3వ డివిజన్ కార్పొరేటర్ ప్రసూన శ్రీనివాస్ రెడ్డి,ఆర్మూర్ 18 వ వార్డు కౌన్సిలర్ శ్రవణ్ కుమార్,స్వాములు మధు,శ్రీనివాస్,అజయ్,గంగా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

గోదావరి మహా హారతికి కరపత్రాల ఆవిష్కరణ



మంథని, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) :

ఈ నెల 27వ తేదీ శుక్రవారం గౌతమేశ్వర దేవాలయం సమీపంలోని గోదావరి తీరంలో నిర్వహించనున్న మహా హారతి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వద్ద గోదావరి హారతి ఉత్సవ సమితి సభ్యులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ.. సకల చరాచర జీవరాశికి జలమే జీవనాధార మని, పంచభూతాల్లో నీరు అత్యంత ప్రాముఖ్యత కలిగినదని పేర్కొన్నారు. అపారమైన జలసంపదను మోసుకెళ్తూ లక్షలాది జీవరాశులకు ఆధారంగా నిలుస్తున్న జీవనది గోదావరి మాతను పూజించడంతో పాటు నదిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గోదావరి నది తీరాన్ని కలుషితం కాకుండా కాపాడుకోవాలని, నదీ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న సాయంత్రం నిర్వహించే మహా హారతి కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయిని నారాయణ, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాస్ గుప్తా, రావుల సతీష్, మేడగోని రాజమౌళి గౌడ్, కొమరవెల్లి హరీష్ గుప్తా, రేపాక శంకర్, నూక శ్రీనివాస్, నామిని నగేష్, గాజుల సురేష్, సుదర్శన్, జంగం రాజు, బండారి సునీత, మైథిలి, అనురాధ, రేపాల భాగ్యమ్మ, కొంజర్ల రాధ తదితరులు పాల్గొన్నారు.

తీవ్ర ఆర్థిక సంక్షోభంలో తెలంగాణలోని ప్రింటింగ్ పరిశ్రమలు

- సమస్యలు తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన తెలంగాణ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్..
- రూ. 111 కోట్లకు పైగా పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని నివేదన..

ఉప్పల్, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణ రాష్ట్రంలోని ప్రింటింగ్ పరిశ్రమలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని, ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణ సంస్థతో పాటు తెలుగు అకాడమీ నుంచి రావాల్సిన సరూ. 111 కోట్లకు పైగా పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ప్రింటింగ్ సంస్థలు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను నిర్దిష్ట గడువులోగా ముద్రించి, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సరఫరా చేస్తున్నాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 60కి పైగా ప్రింటింగ్ సంస్థలు ప్రతి సంవత్సరం టెండర్లలో పాల్గొని ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా పుస్తకాలను ముద్రించి అందిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే గత నాలుగు సంవత్సరాలుగా ప్రింటర్లకు రావాల్సిన బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణకు సంబంధించి గత మూడేళ్లుగా సుమారు రూ. 76 కోట్లు, తెలుగు అకాడమీకి సంబంధించి గత నాలుగేళ్లుగా రూ. 35 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. ఈ బకాయిల విడుదల కోసం పాఠ్యపుస్తక ముద్రణ సంస్థ, తెలుగు అకాడమీ డైరెక్టర్లు, సంబంధిత కమిషనర్లు, ప్రిన్సిపల్ సెక్రటరీలను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. దీంతో మీడియా ద్వారా తమ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

కాగా ఈ ప్రింటింగ్ పరిశ్రమలపై ప్రత్యక్షంగా సుమారు 15 వేల మంది, పరోక్షంగా మరో 10 వేల మంది ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. బకాయిలు విడుదల కాకపోవడంతో ఉద్యోగుల జీతాలు, పరిశ్రమల అద్దెలు, విద్యుత్ బిల్లులు, కాగితం, ఇతర ముడిసరుకుల సరఫరాదారులకు చెల్లింపులు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే అనేక ప్రింటింగ్ సంస్థలు శాశ్వతంగా మూతపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రభుత్వానికి మూడు ప్రధాన విజ్ఞప్తులు చేసింది :

ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ. 76 కోట్లను తక్షణమే విడుదల చేయాలి. తెలుగు అకాడమీకి



సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ. 35 కోట్లకు పైగా బకాయిలను వెంటనే చెల్లించాలి. భవిష్యత్తులో టెండర్లు నిర్వహించే ముందే అవసరమైన బడ్జెట్‌ను మంజూరు చేసి, ప్రింటింగ్ సంస్థలకు సకాలంలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.

ఎం ఎస్ ఎం ఈ రంగానికి చెందిన తెలంగాణ ప్రింటింగ్ పరిశ్రమలు సుమారు 25 వేల మందికి పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పిస్తున్నాయని, వేలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉన్న ఈ పరిశ్రమలను కాపాడేందుకు ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని తెలంగాణ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చేతులెత్తి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డి. వినోద్ కుమార్, ప్రధానకార్యదర్శి బి. వెంకట్‌రెడ్డి, కోశాధికారి ఏ. ఉత్తమ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కె. స్వామి రెడ్డి, సంయుక్త కార్యదర్శి వి. అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు పి. శ్రీనివాస్ రెడ్డి, కె. తేజ, సభ్యులు ఎం.డి. అబ్దుల్ రవూఫ్, కె. జలంధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో భాగంగా

కుతుబ్ షాహీ సమాధుల వద్ద 'ప్రకృతి - వారసత్వం సమ్మేళనం'

- ప్రత్యేక వాక్ నిర్వహించిన తెలంగాణ పర్యాటక శాఖ

హైదరాబాద్, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : ప్రపంచ వారసత్వ వారోత్సవాల సందర్భంగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ, తెలంగాణ ప్రభుత్వ పురావస్తు, వారసత్వ శాఖ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఇబ్రహీం బాగ్‌లో ఉన్న చారిత్రక కుతుబ్ షాహీ సమాధుల ప్రాంగణంలో 'నేచర్ మీట్స్ హెరిటేజ్' (ప్రకృతి - వారసత్వం సమ్మేళనం) పేరుతో ప్రత్యేక వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది వారసత్వ ప్రేమికులు, ప్రకృతి ఔత్సాహికులు, పక్షి పరిశీలకులు పాల్గొన్నారు. చారిత్రక కట్టడాల వైభవం, అద్భుతమైన నిర్మాణ శైలి, ప్రకృతి అందాలు, జీవవైవిధ్యం మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి మాట్లాడుతూ, తెలంగాణకు ఉన్న అపారమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు వారసత్వ సంపద ప్రాముఖ్యతను తెలియజేస్తూ, వాటి పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. కుతుబ్ షాహీ సమాధులు పర్షియన్, దక్కనీ, భారతీయ నిర్మాణ శైలుల సమ్మేళనానికి అద్భుతమైన ప్రతీకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హెరిటేజ్ వాక్, నేచర్ వాక్‌ల ద్వారా పాల్గొన్నవారికి చారిత్రక కట్టడాల ప్రాముఖ్యత, వాటి నిర్మాణ శైలి, స్థానిక మరియు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వృక్షజాతులు, వాటి పర్యావరణ ప్రాధాన్యత, పక్షుల ఆవాసాల పరిరక్షణలో వృక్షసంపద పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా నిర్వహించిన పక్షుల



పరిశీలన కార్యక్రమంలో పక్షుల కూతలు, వాటి ప్రత్యేక శారీరక లక్షణాల ఆధారంగా వివిధ జాతులను గుర్తించే పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా 40కి పైగా పక్షి జాతుల గురించి వివరించగా, స్పాటెడ్ అవుల్, బ్లాక్ డ్రోంగో, ఫ్లవర్ హెడ్డెడ్ పారకీట్, స్పాటెడ్ డవ్, బ్లాక్ కైట్, ఇండియన్ రాబిన్, గ్రీన్ బీ ఈటర్, కింగ్‌ఫిషర్, ఏషియన్ కోయల్, ఇండియన్ సిల్వర్‌బిల్, లిటిల్ స్విఫ్ట్ తదితర పక్షులను పాల్గొన్నవారు ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా టీజీ టీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరు, ఐఏఎస్ మాట్లాడుతూ.. "తెలంగాణ వారసత్వ సంపద కేవలం చారిత్రక కట్టడాలకే పరిమితం కాదు. ఆ కట్టడాల చుట్టూ విస్తరించి ఉన్న ప్రకృతి, జీవవైవిధ్యం కూడా మన వారసత్వంలో అంతర్భాగమే. 'నేచర్ మీట్స్ హెరిటేజ్' కార్యక్రమం ద్వారా ప్రకృతి, సాంస్కృతిక వారసత్వం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు, ముఖ్యంగా యువతలో వాటి పరిరక్షణ పట్ల అవగాహన, బాధ్యతను పెంపొందించడమే మా లక్ష్యం. సుమారు 50 మంది ఔత్సాహికులు పాల్గొనడం ఆనంద దాయకం. ఇటువంటి కార్యక్రమాలు వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన అనుభవాత్మక పర్యాటక అభివృద్ధికి దోహదపడతాయి" అని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ పర్యాటక శాఖ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్) మన్వి పాల్గొన్న వారికి స్వాగతం పలుకుతూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను వివరించారు. వారసత్వ నిపుణులు, ప్రకృతి పరిశీలకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వాక్‌లు పాల్గొన్నవారికి చరిత్ర, నిర్మాణ కళ, పర్యావరణం, పక్షుల వైవిధ్యంపై విలువైన అవగాహనను అందించాయి. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మూడవ నేచర్ వాక్‌ను నవంబర్ 29, 2026, ఆదివారం నిర్వహించనున్నట్లు టీజీ టీడీసీ ప్రకటించింది. ఆసక్తి గల వారు మరిన్ని వివరాలు మరియు రిజిస్ట్రేషన్ కోసం 80192 49292 నంబర్‌ను సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక శాఖ, వారసత్వ శాఖ అధికారులు, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ ప్రతినిధులు, వారసత్వ ప్రేమికులు, ప్రకృతి ఔత్సాహికులు పాల్గొన్నారు.

మహిళ హత్య కేసును 24 గంటల్లోనే ఛేదించిన చేవెళ్ల పోలీసులు

- నిందితుడు అరెస్ట్.. - సెల్‌ఫోన్ చోరీ, బ్యాంకు ఖాతా నుంచి రూ.45 వేల బదిలీపై పోలీసులకు ఫిర్యాదు చేసినందుకు మహిళను హత్య చేసినట్లు ఆరోపణ
- ఫ్యూచర్ సిటీ పోలీసుల వేగవంతమైన దర్యాప్తు..
- నిందితుడి నుంచి చోరీ చేసిన సెల్‌ఫోన్, హత్యకు ఉపయోగించిన కత్తి స్వాధీనం

ఫ్యూచర్ సిటీ, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫరా కాలేజీ ఎదురుగా ఉన్న రేకుల ఇంటి సమీపంలో బత్తుల పద్మ అనే మహిళ హత్యకు గురైన కేసును ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చేవెళ్ల పోలీసులు 24 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిందితుడైన కేతావత్ శివ శంకర్ వరప్రసాద్ నాయక్ అలియాస్ శివ (19), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా వెలుగోడు మండలం జమ్మి నగర్‌కు చెందిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి చోరీ చేసిన



సెల్‌ఫోన్‌తో పాటు హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల దర్యాప్తు ప్రకారం, నవంబర్ 20న బత్తుల గురువులు అనే వ్యక్తికి చెందిన సెల్‌ఫోన్‌ను నిందితుడు శివ చోరీ చేసి, అతని బ్యాంకు ఖాతా నుంచి రూ.45,000ను మరో ఖాతాకు బదిలీ చేసినట్లు గుర్తించారు. ఈ ఘటనలో శివపై అనుమానం వ్యక్తం చేసిన గురువులు, బత్తుల పద్మతో కలిసి నవంబర్ 21న చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. తనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కోపం పెంచుకున్న నిందితుడు శివ, పద్మపై కత్తితో దాడి చేసి హత్య చేసి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఈ హత్య ఘటనపై కేసు నమోదు చేసిన చేవెళ్ల పోలీసులు వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. వేగంగా దర్యాప్తు నిర్వహించి కేవలం 24 గంటల్లోనే నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి చోరీ చేసిన సెల్‌ఫోన్, హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా నిందితుడికి ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన మరో రెండు దొంగతనం కేసులతో కూడా సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. చేవెళ్ల పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళ హత్య కేసును 24 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంలో సమర్థవంతంగా పనిచేసిన ఎస్సై వెంకటేష్, పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

విజయవంతంగా షెడ్యూల్డ్ ట్రైబ్స్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సమావేశం

- వివరాలు తెలిపిన డి. పృథ్వి నాయక్, వ్యవస్థాపకులు, అధ్యక్షులు

హైదరాబాద్, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : షెడ్యూల్డ్ ట్రైబ్స్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ (రిజి. నం. 776/2023) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "గిరిజన పట్టభద్రులతో ముఖాముఖి" కార్యక్రమం అత్యంత ఘనంగా, విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన గిరిజన ఉద్యోగులు, అధికారులు, విద్యావంతులు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, యువ పట్టభద్రులు, సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశంలో గిరిజన సమాజ అభివృద్ధిలో విద్యావంతులైన గిరిజన పట్టభద్రుల పాత్ర, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, విద్యా, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ప్రత్యేక నియామక ప్రక్రియ, రాజ్యాంగం కల్పించిన హక్కులు, గిరిజన యువతకు మార్గదర్శకత్వం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. గిరిజన సమాజ అభ్యున్నతికి విద్యావంతులైన గిరిజనులు ఒకే వేదికపైకి వచ్చి తమ విజ్ఞానం, అనుభవం, నైపుణ్యాలను సమాజ అభివృద్ధికి వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. అలాగే గిరిజనుల విద్య, ఉపాధి, ఆర్థిక,



సామాజిక మరియు రాజకీయ అభివృద్ధి కోసం ఐక్యంగా కృషి చేయాలని, ప్రభుత్వాల దృష్టికి గిరిజనుల సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు, విశిష్ట అతిథులకు, వివిధ సంఘాల ప్రతినిధులకు, గిరిజన ఉద్యోగులకు, పట్టభద్రులకు మరియు కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అసోసియేషన్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశం గిరిజన పట్టభద్రుల ఐక్యతకు, భవిష్యత్తు కార్యాచరణకు ఒక బలమైన పునాదిగా నిలిచిందని అసోసియేషన్ అధ్యక్షులు డి. పృథ్వి నాయక్ పేర్కొన్నారు.



భవిష్యత్తులో కూడా గిరిజన సమాజ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ గవర్నర్లు బండారు దత్తాత్రేయ, సీహెచ్. విద్యాసాగర్ రావు, పేరాల శేఖర్ రావు, సింగరేణి మాజీ సీఎండీ ఎన్. బలరాం, ఎక్సయిజ్ అసిస్టెంట్ కమిషనర్ నవీన్ కుమార్, ఫుడ్ సేఫ్టీ డైరెక్టర్ బాలు నాయక్, గిరిజన నాయకులు స్కైలాబ్ నాయక్, బాబీ, మాజీ మంత్రి అమర్‌సింగ్, రేఖ, నందా, స్థానిక కార్పొరేటర్ లచ్చి రెడ్డి పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ ట్రైబ్స్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ, కన్వీనర్ క్రాంతిలు పాల్గొన్నారు..

అంగరంగ వైభవంగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

వలిగొండ, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : మండల పరిధిలోని వెంకటాపుర గ్రామపంచాయతీ పరిధిలోగల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం నందు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీస్వామి వారి కళ్యాణ మహోత్సవం అర్చకులు, వేదపండితులచే అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. దేవస్థానం కార్య నిర్వహణాధికారి, చైర్మన్ దంపతులు శ్రీస్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందజేశారు. కళ్యాణానికి భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వచనం చేయ డమైనది. తదుపరి అన్నదాన సత్రం నిర్మాణానికి శంకుస్థాపన చేయడమైనది. పిసాటి శ్రీనివాస్ రెడ్డి - రేణుకల కుమారులు పిసాటి జితేందర్ రెడ్డి మౌనిక, పిసాటి ఉపేందర్ రెడ్డి -శిల్ప, పిసాటి రవీందర్ రెడ్డి -



త్రిజిత, నీలాద్రి & ఆరుద్ర హాస్పిటల్స్ హయత్ నగర్ వారు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వ హించారు. ఈ మహోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య, చైర్మన్ తుమ్మల శ్రీనివాస్-లక్ష్మీ దంపతులు, వెంకటాపురం గ్రామ సర్పంచ్ కర్నేకంటి కళమ్మ -యాదయ్య, ధర్మకర్తలు తుమ్మల కరుణాకర్ రెడ్డి, దామెర అనం తాచారి, కంబాలపల్లి అండాలు, కొత్త జంగయ్య, ఆవుల చంద్రకళ, రాధారపు రమేష్, భట్టు నర్సింహ్మ, మీసాల ముత్యాలు, కేశిరెడ్డి నరేందర్ రెడ్డి, కూర వెంకటేశం, ఎస్.నర్సింహ్మ, బుర్కల కుమార్ గౌడ్, బోడిగే వెంకటేశం ఎక్స్ అఫిషియో మెంబర్ ప్రతాపురం శ్రీనివాసా చార్యులు, మండల నాయకులు, గ్రామపెద్దలు, మరియు దేవస్థానం అర్చకులు, సిబ్బంది , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



టీజీఓ హైదరాబాద్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం..

- హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రమోటర్ల సమావేశం నిర్వహణ..
- జిల్లా ఉపాధ్యక్షుడిగా డాక్టర్ క్రోథా విద్యాసాగర్ ఎన్నిక..



హైదరాబాద్, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్ నాయకత్వంలో, నవంబర్ 19, 2026న హైదరాబాద్‌లోని మసాబ్ ట్యాంక్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో కార్యవర్గ సమావేశం విజయవంతంగా జరిగింది. దీనిని అనుసరించి, హైదరాబాద్ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ హౌస్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన ప్రమోటర్ల సమావేశం నిర్వహించబడింది. కార్యవర్గ సమావేశం సందర్భంగా, డాక్టర్ క్రోథా విద్యాసాగర్‌ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్ జిల్లాశాఖ ఉపాధ్యక్షుడిగా జిల్లా అధ్యక్షుడు ఎం.బి.కృష్ణయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ముఖ్య అంశాలు మరియు డిమాండ్లు : ఈ కార్యక్రమానికి టీజీఓ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగుల కీలక పాత్రను వివరిస్తూ ఉత్తేజకరమైన ప్రసంగం చేశారు. అసోసియేషన్ తరపున, ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ముఖ్యంగా ఈ క్రింది డిమాండ్లను లేవనెత్తారు :

- పెండింగ్‌లో ఉన్న నాలుగు కరువు భత్యాలను వెంటనే మంజూరు చేసి విడుదల చేయాలి.
- పే రివిజన్ కమిషన్ సిఫార్సులను త్వరగా అమలు చేయాలి. - కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. - ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ కింద వైద్య సేవలను క్రమబద్ధీకరించి, అవి సమర్థవంతంగా అందేలా చూడాలి. - కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు ఐదు రోజుల పని వారాన్ని అమలు చేయాలి.

పాల్గొన్న ప్రముఖులు : రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటయ్య, జిల్లా కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జిల్లా కోశాధికారి జి. వెంకటరమణతో పాటు, జిల్లావ్యాప్తంగా ఉన్న పలువురు కార్యవర్గ సభ్యులు, గెజిటెడ్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

సుచిత్ర జంక్షన్‌లో ఉచిత వైద్య శిబిరం

- జనసేన డాక్టర్స్ వింగ్ నంబల్ల వేంకట సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహణ..
- ప్రజాసేవే జనసేన లక్ష్యం - ఆరోగ్యమే మహాభాగ్యం



హైదరాబాద్, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : సుచిత్ర జంక్షన్‌లో జనసేన డాక్టర్స్ వింగ్ యువ నాయకుడు డాక్టర్ నంబల్ల వెంకట సాయికుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ రోహిత్, డాక్టర్ మాధవి అసిస్టెన్స్ మౌనిక జ్యోతి పాల్గొన్నారు.. ప్రజలకు వైద్య సేవలు అందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన వైద్య సలహాలు అందించారు. సమాజ సేవలో భాగంగా ప్రజలకు వైద్య సేవలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. జనసేన పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా ఆరోగ్య రంగంలో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

ఘనంగా శ్రీ దాసాంజనేయ స్వామి

ఆలయ పున:ప్రతిష్ట మహోత్సవం..

- విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ నిర్మాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : మండల పరిధిలోని పహిల్వాన్ పురం (మదిరే)పల్లె వంపులో శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ నిర్మాణ మహోత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ బొక్క పద్మారెడ్డి, వైస్ చైర్మన్ గూడూరు నర్సిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పాల్గొని ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు దేవాలయ పున:ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం భక్తులకు బొక్క ఝాన్సీ.చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు, అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను గ్రామ పెద్దలను ఆలయ కమిటీ సభ్యులు మెమెంటో శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి, ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గరిసే రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇల్లును సందర్శించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య గౌడ్ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి



వలిగొండ,నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరై పూర్తయిన ఇంటిని ఆదివారం రామన్నపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య గౌడ్ స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి సందర్శించారు పట్టణ కేంద్రానికి చెందిన శీలం ఇందిర స్వామికి ప్రభుత్వం ద్వారా ఇందిరామ పథకం కింద ఇల్లు మంజూరు అయ్యింది అట్టి ఇల్లు పూర్తి అయి నూతన గృహప్రవేశం చేశారు ఈ సందర్భంగా ఇట్టి ఇంటిని సందర్శించారు ఈ సందర్భంగా ఇంటి యజమాని శీలం స్వామి సత్తయ్య గౌడును సర్పంచ్ వెంకట పాపిరెడ్డిని సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రాపోలు సుదర్శన్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, బొడిగే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు కల్వకోల్ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

మహేశ్వరం, (జర్నలిస్ట్ ఫైల్) :



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మాట్లాడుతూ..చిన్నారులకు రెండే రెండు చుక్కలు పోలియో బారిన పడకుండా చేస్తాయని కల్వకోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమా నికి హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఐదేల్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు.రెండు చుక్కలు నిండు జీవితాన్ని కాపాడుతుందని,అంగ వైకల్యం నుంచి దూరంగా ఉంచుతుందని కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ అన్నారు .చిన్నారులకు అంగవైకల్యం ప్రాప్తిస్తే జీవితాంతం ఆ వ్యక్తి, కుటుంబం బాధపడా లన్నారు. మానసికంగా క్షోభను అనుభవించాల్సి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో... ఉప్పు సర్పంచ్ జనార్దన్ గౌడ్ బక్కని రవి మాదిగ అంగన్వాడి టీచర్ సంతోష, ఆశ వర్కర్ మమత, తదితరులు పాల్గొన్నారు

గాంధీ భవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వ హించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) విస్తృతస్థాయి సమావేశానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,నూతన తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ జీఎం సందీప్,రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,పీసీసీ కార్యవర్గ సభ్యులు తదితర ముఖ్య నాయకులు హాజర య్యారు.ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు,ప్ర భుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం,పార్టీ నాయకులు,కార్యకర్తల సమన్వయంతో భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.

పల్స్ పోలియో చుక్కల పంపిణీ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు శిబిరాల పరిశీలన.....

- అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా పథకం అందాలి.....
- చిన్నారుల ఆరోగ్య రక్షణకు పల్స్ పోలియో తప్పనిసరి: చైర్‌పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి



శామీర్‌పేట,నవంబరు23(జర్నలిస్ట్ ఫైల్):మున్సిపాలిటీ పరిధిలో ప్రజారోగ్యం, కుటుంబ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు శిబిరాలను మున్సిపల్ చైర్‌పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి సందర్శించారు. లాల్గడి మలక్‌పేట, మజీద్‌పూర్, అలియాబాద్ ప్రాంతాల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనం తరం ఆయా ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు శిబిరా లను సందర్శించి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన కుటుంబాలందరికీ పథకం ప్రయోజనాలు అందేలా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఎలాంటి అర్హులైన కుటుంబాలు మిగిలిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదే శించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సున్నా నుంచి ఐదేళ్లలోపు వయస్సు గల చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారిని కూడా వదలకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా ప్రతి కుటుం బానికి ఆర్థిక భద్రత కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

విద్యార్థుల లక్ష్యమే భవిష్యత్తుకు పునాది!

- గిరిజన సంక్షేమ వసతి గృహంలో కెరీర్ మార్గదర్శక సదస్సు
- ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించిన జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక

మేడ్చల్, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) :



విద్యార్థులు చదువుతో పాటు స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక అన్నారు. గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఆదివారం మేడ్చల్‌లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహంలో కెరీర్ కౌన్సెలింగ్, ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక అవ గాహన సదస్సు నిర్వహించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పద్మజ అభ్యర్థన మేరకు ఎం. రాధిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పద్మజ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో క్రమశి క్షణ పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకో వాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా అవకాశాలను సద్వి నియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.భవిష్య త్తుకు తగిన కోర్సుల ఎంపికసదస్సులో జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక విద్యార్థులకు పదో తరగతి అనంతరం ఇంటర్మీడియట్, పాలిటె క్నిక్, ఐటీఐ, డిప్లొమా వంటి కోర్సుల్లో ఉన్న అవకాశాలను వివరించారు. ఇంటర్మీడియట్ తరువాత బీఏ, బీకాం, బీఎస్సీ, బీటెక్‌తో పాటు బీబీఏ, బీసీఏ, బీఈడీ, డీఈడీ వంటి కోర్సుల ద్వారా ఎంచుకోవచ్చిన వివిధ వృత్తి మార్గాలపై అవగాహన కల్పించారు. బోధన, న్యాయశాస్త్రం, బ్యాంకింగ్, ఖాతాల నిర్వహణ, నర్సింగ్, వ్యవసాయం, సాంకేతిక రంగాలు, రక్షణ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను వివరించారు.ఉద్యోగ విజయానికి పది లక్షణా లుమంచి ఉద్యోగిగా ఎదగాలంటే కేవలం విద్యార్హతలే కాకుండా వ్యక్తిత్వ వికాసం కూడా ముఖ్యమని రాధిక తెలిపారు. క్రమశిక్షణ, సమ యపాలన, నిజాయితీ, కష్టపడే తత్వం, జట్టుగా పనిచేయడం వంటి పది ముఖ్యమైన లక్షణా లను విద్యార్థులకు వివరించారు. ఉద్యోగ రంగంలో పోటీతత్వాన్ని ఎదుర్కోవడానికి అవ సరమైన నైపుణ్యాలను ఇప్పటి నుంచే అలవర్చు కోవాలని సూచించారు.ఉపాధి కార్డు నమోదుపై అవగాహనతెలంగాణ ఉపాధి కార్డు నమోదు ప్రక్రియను కూడా విద్యార్థులకు వివ రించారు. ఉపాధి శాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా, మొబైల్ ఫోన్ లేదా మీ సేవ కేంద్రాల సహాయంతో నమోదు చేసుకునే విధానాన్ని దశలవారీగా తెలియజేశారు. విద్యార్థుల భవి ష్యత్తుకు ఉపయోగపడే పోస్టర్లు, అధ్యయన సామగ్రిని అందజేశారు.ఈ సదస్సులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమానికి అవకాశం కల్పించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పద్మజకు, వసతి గృహ వార్డెన్‌కు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థి దశలోనే సరైన కోర్సును ఎంచుకుని, నైపుణ్యాలను పెంపొందించు కుంటే భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకా శాలను అందిపుచ్చుకోవచ్చనే సందేశంతో సదస్సు ముగిసింది.

ఆర్యవైశ్యుల వన సమారాధనలో వెల్లివిరిసిన ఐక్యతాభావం

- ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, వనభోజనాలు
- హాజరైన మాజీ జడ్పీటీసీ బానోతు కొండ, గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి

బోనకల్, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) :



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధన కార్యక్రమం ఆధ్యాత్మికత, ఐక్యత, ఆత్మీయ తల మధ్య ఘనంగా జరిగింది. మండల కేంద్రంలోని వత్సవాయి రోడ్డులో గల మామిడి తోటలో సామూహిక సత్యనారా యణ స్వామి వ్రతం, వన సమారాధన, వన భోజనాల కార్యక్రమాలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య కుటుంబాల సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చంద్రశే ఖర్ హాజరై మాట్లాడుతూ.. కార్తీక మాసంలో నిర్వహించే వన సమారాధనలు ఆర్యవైశ్యుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలకు ప్రతీకలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొంది స్తాయని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ సమాజ హితాన్ని కోరుకుంటా రని, అహింసా మార్గంలో నడుస్తూ ఇతరు లకు సహాయపడే గొప్ప మనస్తత్వం కలిగి ఉంటారని తెలిపారు. వివాదాలకు దూరంగా ఉంటూ ఐకమత్యంతో ముందుకు సాగుతున్న సంఘంగా ఆర్యవైశ్య సంఘం ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ జడ్పీటీసీ బానోతు కొండ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వన సమారాధన కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, సహకారం, స్నేహభావంతో మెలగాలని సూచించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్ర మాలు కుటుంబాల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు సమాజంలో ఐక్యతను పెంపొందించేం దుకు దోహదపడతాయని అన్నారు. సంఘ సభ్యులంతా కలిసి సంప్రదాయాలను కాపాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుండాలని ఆకాంక్షించారు.

బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి మాట్లాడుతూ.. వన సమారాధన వంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయా లకు అద్దం పడతాయని అన్నారు. కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం, ఆత్మీయంగా వనభోజనాలు చేయడం ఆనందదాయక మని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పెద్దల అనుభవాలు, ఆశీస్సులు చిన్న తరానికి అందుతాయని, పిల్లల్లో మన సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుం దని తెలిపారు. బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం మరిన్ని సేవా, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన హరికృష్ణకు ఘన సన్మానం

ఈ సందర్భంగా రావినూతల గ్రామానికి చెందిన సొల్లేటి పురుషోత్తం కుమారుడు సొల్లేటి హరికృష్ణ న్యాయ విద్యను పూర్తి చేసిన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. సంఘం సీనియర్ నాయకులు రంగా నాగే శ్వరరావు, మండల అధ్యక్షులు చేడే వెంకటే శ్వరరావు తదితరులు హరికృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ, సామాన్యులకు న్యాయం అందిం చేందుకు కృషి చేయాలని సూచించారు. న్యాయాన్ని కాపాడే వృత్తిలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

పాల్గొన్న ప్రముఖులు, సంఘ నాయకులు

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు, కార్యదర్శి కలవల బాబు, కోశాధికారి గుర్రం పూర్ణయ్య, చిరునోముల సర్పంచ్ అనుమోలు చంద్రకళ, అనుమోలు చింటూ, సంఘ సీనియర్ నాయకులు రంగా నాగేశ్వరరావు, పల్లపోతుల వెంకట గోపాలరావు, రంగా హనుమంతరావు, తుమ్మలపూడి శ్రీనివాసరావు, వెచ్చ సీతారా ములు, రంగా సత్యనారాయణ, రంగా జనార్దన్, బచ్చు వెంకటేశ్వరరావు, చెన్న భాను ప్రకాష్, ఇమ్మడిశెట్టి రామకోటేశ్వర రావు, ఇమ్మడిశెట్టి నారాయణ, కటకం రవి కుమార్, చల్ల వెంకటరమణ, చేడే సాయిబాబా, చేడే వేణు, తెల్లాకుల శ్రీనివా సరావు, మిరియాల వెంకటేశ్వర్లు, మిర్యాల రవి, గుర్రం నరేష్, గుర్రం శ్రీనివాసరావు, పారేపల్లి కృష్ణమూర్తి తదితర సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అనంతరం సామూహిక వనభోజ నాలు నిర్వహించారు. ఆత్మీయ పలకరిం పులు, కుటుంబ సభ్యుల కలయికలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య వన సమా రాధన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

ధవళేశ్వరం అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించండి



- రెండు ఓట్లు కమలం గుర్తుపైనే వేసి రేలంగి శ్రీదేవి, మనోజ్‌ను గెలిపించండి
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపు

ధవళేశ్వరం, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించి ధవళేశ్వరం అభివృద్ధికి సహకరించాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి కోరారు. ధవళేశ్వరం కాటన్ వీధిలో ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవి, స్థానిక కార్పొరేటర్ అభ్యర్థి మనోజ్‌కు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ ధవళేశ్వరంలో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు స్థానిక ఎమ్మెల్యే బుచ్చి చౌదరి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఆయన చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మేయర్, కార్పొరేటర్ సహకారం తోడైతే ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ప్రజలు మద్దతు ఇవ్వడంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అందుతున్న నిధులు, వనరులను స్థానిక అభివృద్ధికి వినియోగించుకోవాలంటే నగరపాలక సంస్థలోనూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవి సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎదిగి ప్రజాసేవకు ముందుకు వచ్చారని, ట్రాఫిక్, తాగునీరు, డ్రైనేజీ, గృహ సమస్యలపై ఆమెకు అవగాహన ఉందని తెలిపారు. కార్పొరేటర్ అభ్యర్థి మనోజ్ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొన్నారు.

రెండు ఓట్లు కమలం గుర్తుకే : ఓటర్లు ఎలాంటి అయోమయానికి గురికాకుండా రెండు ఓట్లను కమలం గుర్తుపైనే వేయాలని పురంధేశ్వరి విజ్ఞప్తి చేశారు. గులాబీ రంగు బ్యాలెట్ స్లిప్‌లో ఐదో స్థానంలో ఉన్న మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవికి, తెలుపు రంగు బ్యాలెట్ స్లిప్‌లో మొదటి స్థానంలో ఉన్న కార్పొరేటర్ అభ్యర్థి మనోజ్‌కు ఓటు వేయాలని కోరారు.

ప్రజాసేవే లక్ష్యం: రేలంగి శ్రీదేవి: మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవి మాట్లాడుతూ పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు అవగాహన ఉందని, వాటి పరిష్కారానికి కృషి చేయాలనే సంకల్పంతో ప్రజల ముందుకు వచ్చానన్నారు. తనను ఆశీర్వదించి మేయర్‌గా గెలిపించాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.

టీడీపీ సీనియర్ నాయకుడు వేములపల్లి సతీష్ కుమార్ మృతి



- కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

అమృతలూరు,నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : అమృతలూరు మండలం కూచిపూడి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు వేములపల్లి సతీష్ కుమార్ (45) అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కూచిపూడి గ్రామానికి చేరుకుని, సతీష్ కుమార్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సతీష్ కుమార్ మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

పోలింగ్ సందర్భంగా నవంబరు 26, 29, డిసెంబరు 2న సెలవు



గుంటూరు, నవంబర్ 23(జర్నలిస్ట్ ఫైల్): మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ, పొన్నూరు మున్సిపాలిటీలో నవంబర్ 26వ తేదీన పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో స్థానిక సెలవును ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలింగ్ నిర్వహించే ప్రాంతాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని చెప్పారు. ఎన్నికలు నిర్వహించనున్న ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా స్థానిక సెలవు ప్రకటించినట్లు వివరించారు. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం, 1881 పరిధిలోకి వచ్చే పోలింగ్ ప్రాంతాల్లో సైతం ఇది వర్తిస్తుందని చెప్పారు. ఓటు హక్కుకలిగి ఉన్న ప్రతి వ్యక్తి ఓటు హక్కును వినియోగించుకునే కునేందుకు సెలవును ప్రకటించడం జరిగిందని వివరించారు.

నవంబరు 29, డిసెంబరు 2 పంచాయతీ పోలింగ్

నవంబరు 29, డిసెంబరు 2వ తేదీన పంచాయతీ పోలింగ్ జరుగుతున్నందున ఆయా ప్రాంతాల్లో స్థానిక సెలవును ప్రకటించడం జరిగిందని చెప్పారు.

గుంటూరు మేయర్‌గా కోవెలమూడి లక్ష్మి అపర్ణ ప్రమాణ స్వీకారం

- డిప్యూటీ మేయర్‌గా యర్రంశెట్టి రాజేష్ ఎన్నిక
- సందడిగా నగర పాలక సంస్థ కార్యాలయం
- అభిమానుల కేరింతల మధ్య కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం







గుంటూరు, నవంబర్ 23(జర్నలిస్ట్ ఫైల్):గుంటూరు నగర మేయర్‌గా శ్రీమతి కోవెలమూడి లక్ష్మి అపర్ణ ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా కలెక్టర్, ప్రిసైడింగ్ అధికారి సి.ఎం. సాయికాంత్ వర్మ మేయర్‌తో పాటు నగరంలోని 76 మంది కార్పొరేటర్లతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో 76 మంది కార్పొరేటర్లు హాజరై ప్రమాణ స్వీకారం చేశారు.

అనంతరం డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించగా, 64వ వార్డు కార్పొరేటర్ యర్రంశెట్టి రాజేష్ ఎన్నికయ్యారు. 24వ వార్డు కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ ఆయన పేరును ప్రతిపాదించగా, 45 మరియు 6వ వార్డు కార్పొరేటర్లు ముత్తినేని రాజేష్, ఇర్రి సాయి బలపరిచారు. ఈ పదవికి మరెవరూ పోటీలో లేకపోవడంతో యర్రంశెట్టి రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ ప్రకటించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ మాట్లాడుతూ మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈసారి ప్రజల చేత నేరుగా మేయర్‌గా ఎన్నికైన శ్రీమతి కోవెలమూడి లక్ష్మి అపర్ణకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నగర అభివృద్ధిలో ప్రజాప్రతినిధులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. గుంటూరు నగర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కార్పొరేటర్లందరితో కలిసి పనిచేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. నగర అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. మరోసారి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

గుంటూరు నగరాన్ని దేశంలోనే అత్యుత్తమ కార్పొరేషన్లలో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యం

గుంటూరు నూతన మేయర్ కోవెలమూడి లక్ష్మి అపర్ణ

అనంతరం నూతన మేయర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన గుంటూరు నగరపాలక సంస్థకు మేయర్‌గా బాధ్యతలు చేపట్టడం తనకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందని అన్నారు. తనపై నమ్మకం ఉంచి మేయర్‌గా సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్, బీజేపీ పెద్దలకు, కేంద్ర మంత్రి చంద్రశేఖర్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

గుంటూరు నగర ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే తన ముఖ్య ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. గుంటూరు నగరాన్ని దేశంలోని అత్యుత్తమ నగరపాలక సంస్థల్లో ఒకటిగా తీర్చిదిద్దడం, నగరంలోని ప్రతి ఇంటికీ అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడం తమ సమష్టి లక్ష్యమని, అదే తమ ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక అని స్పష్టం చేశారు.

ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో నగర అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొంటూ, తనకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు నజీర్ అహ్మద్, గళ్ళా మాధవి, బూర్ల రామాంజనేయులు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్, ఇతర నాయకులు తదితరులు హాజరయ్యారు.

రాజమహేంద్రవరం అభివృద్ధికి కూటమి గెలుపు కీలకం

- కూటమికి రాష్ట్రవ్యాప్తంగా 100 శాతం స్ట్రైక్‌రేట్..
- ఇక్కడా అదే ఫలితం రావాలి
- మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవిని గెలిపించండి
- మంత్రి కందుల దుర్గేష్ పిలుపు



రాజమహేంద్రవరం, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్): రాజమహేంద్రవరం నగరాన్ని మహానగరంగా అభివృద్ధి చేయాలంటే నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం కీలకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి మంచి ఫలితాలు సాధించిందని, అదే ఫలితాన్ని రాజమహేంద్రవరంలోనూ పునరావృతం చేయాలని కోరారు.

కూటమి మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవి, కార్పొరేటర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం డీలక్స్ సెంటర్ నుంచి కోటగుమ్మం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

కోటగుమ్మం సెంటర్‌లో జరిగిన సభలో దుర్గేష్ మాట్లాడుతూ.. 72 వార్డులకు విస్తరించిన తర్వాత రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు జరుగుతున్న తొలి ఎన్నికలు కీలకమైనవని చెప్పారు. రూరల్ ప్రాంతాలు కూడా నగర పరిధిలోకి రావడంతో రాజమహేంద్రవరం విస్తరిస్తోందన్నారు. కూటమి తరపున దళిత మహిళ రేలంగి శ్రీదేవిని మేయర్ అభ్యర్థిగా నిలబెట్టడం ద్వారా అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యమిచ్చామని పేర్కొన్నారు. కమలం గుర్తుకు ఓటు వేసి ఆమెను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రధాని మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అర్హులైన పేదలకు చేరాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి బలంగా ఉండాలని అన్నారు. నవంబరు 26న జరిగే పోలింగ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు ఆయా పార్టీల గుర్తులైన సైకిల్, గాజు గ్లాసు, కమలం గుర్తులపై ఓటు వేయాలని కోరారు. ప్రజలు వేసే ప్రతి ఓటు నగర భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు.

ఈ ర్యాలీలో రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎన్నికల సమన్వయకర్త దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలు.. చంద్రబాబు పాలనా స్ఫూర్తితో పనిచేస్తాం

- ప్రజల మన్ననలు పొందేలా నగర అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు, నవంబర్ 23(జర్నలిస్ట్ ఫైల్): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలు, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా స్ఫూర్తితో ప్రజల మన్ననలు పొందేలా నూతన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు పనిచేయాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. గుంటూరు నగరపాలక సంస్థ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం నేపథ్యంలో సోమవారం ఆమె ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

శ్రీనివాసరావుపేటలోని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి గళ్ళా మాధవి, కూటమి కార్పొరేటర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి భారీ ర్యాలీగా జిల్లా టీడీపీ కార్యాలయానికి చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.. నూతన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల ప్రమాణస్వీకారానికి ముందు ఎన్టీఆర్ ఆశీస్సులు తీసుకుని కార్యక్రమానికి బయలుదేరడం ఆనందంగా ఉందన్నారు. పరిపాలన ఎలా ఉండాలో ఎన్టీఆర్‌ను, అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ పాలన ఎలా సాగించాలో చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

2024 ఎన్నికల్లో తమపై నమ్మకంతో గెలిపించిన గుంటూరు ప్రజలు, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమికి అండగా నిలిచి ఘనవిజయం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా భావించి మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు సాగిస్తున్న పాలన స్ఫూర్తితో గుంటూరు నగర అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, నూతన మేయర్ కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్, ఎన్డీయే కూటమి కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి పాలనలోనే మైనారిటీల అభ్యున్నతి

- మైనారిటీ ఆత్మ గౌరవాన్ని కాపాడాం
- సంక్షేమ ఫలాలను అందించాం
- మైనారిటీ రుణాలు, విద్యా ప్రోత్సాహకాలు అమలు పరిచాం
- కూటమికి మైనారిటీలు మద్దతు పలకాలని విజ్ఞప్తి
- నరసరావుపేటలో మైనారిటీల ఆత్మీయ సమావేశంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు నసీర్, చదలవాడ



గుంటూరు, నవంబర్ 23(జర్నలిస్ట్ ఫైల్):రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచే మైనారిటీల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్‌స్పష్టం చేశారు. నరసరావుపేట మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని మైనారిటీ సోదరులతో కూటమి నాయకులు ప్రత్యేక ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ, నసీర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని, కూటమి ప్రభుత్వం మైనారిటీల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరు, ఉర్దూ పాఠశాలల బలోపేతం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ వంటి ఎన్నోకీలక నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుందని వివరించారు. నరసరావుపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మునిసిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మైనారిటీ కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. మునిసిపాలిటీలో అవినీతి రహిత, పారదర్శక పాలన అందాలంటే కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మైనారిటీల పక్షపాతి అని పేర్కొన్నారు. దుల్హన్ పథకం పునరుద్ధరణ, ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనాల పెంపు వంటి సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేశారు. మైనారిటీల భద్రత, గౌరవానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో మైనారిటీలంతా ఏకతాటిపై నిలిచి కూటమికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

గుడివాడ 41వ వార్డులో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా విస్తృత ప్రచారం



- కొత్త జ్యోతికుమారి విజయానికి సమష్టిగా కృషి చేయాలి
- బీజేపీ ఏపీ మీడియా ఇన్‌ఛార్జి కీలారు దిలీప్ పిలుపు

గుడివాడ, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్): పట్టణంలోని 41వ వార్డులో బీజేపీ అభ్యర్థి కొత్త జ్యోతికుమారికి మద్దతుగా బీజేపీ ఆంధ్రప్రదేశ్ మీడియా ఇన్‌ఛార్జి కీలారు దిలీప్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఓటర్లను కలుసుకుని బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు.

అనంతరం బీజేపీ ఎన్నికల కార్యాలయంలో అభ్యర్థి కొత్త జ్యోతికుమారితో కలిసి పార్టీ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. జిల్లా అధ్యక్షుడు తాటినేని శ్రీరామ్, మాజీ జిల్లా అధ్యక్షులు రాజాబాబు గుంటకొండ, రామినేని కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు సూరి లక్ష్మీనారాయణ అలియాస్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచారాన్ని మరింత విస్తృతం చేయడం, క్షేత్రస్థాయిలో కార్యకర్తల భాగస్వామ్యం, ఎన్నికల కార్యాచరణపై చర్చించారు. ఎన్డీయే కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఐక్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు.

కూటమి పార్టీల మధ్య పరస్పర సహకారం, సమిష్టి కృషితో 41వ వార్డులో బీజేపీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

వాజపేయి విగ్రహానికి నివాళులర్పించి ప్రమాణ స్వీకారానికి ర్యాలీ



- గుంటూరు నగరపాలక సంస్థలో ముగ్గురు బీజేపీ కార్పొరేటర్ల ప్రమాణం

గుంటూరు, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : గుంటూరు నగరపాలక సంస్థకు బీజేపీ నుంచి నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు గాయత్రి రంగా వజ్జుల, గాయత్రి బెహరా, డాక్టర్ శన క్కాయల ఉమాశంకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీపురంలోని వాజపేయి సర్కిల్‌లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహానికి పార్టీ నాయకులు, నూతన కార్పొరేటర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకుని ముగ్గురు కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలపాటి రవికుమార్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు క్రిష్టిపాటి నారాయణరెడ్డి, బజరంగ్ రామకృష్ణ, రంగావజ్జుల లక్ష్మీపతి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చరకా కుమార్ గౌడ పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ మేళం సైదయ్య, రామినేని రవీంద్ర, జితేంద్ర గుప్తా, డాక్టర్ ప్రవంతి, కుర్ర శ్రీనునాయక్, అబ్రహం, జంధ్యాల సాయిరాధాకృష్ణ, చింతపల్లి వెంకట్, అన్నా బాలరంగయ్య, నూకల సాంబశివరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమక్షంలో

తెనాలి మున్సిపల్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం





- చైర్మన్‌గా తోటకూర వెంకట రమణారావు బాధ్యతల స్వీకారం
- వైస్ చైర్మన్‌గా టీడీపీకి చెందిన పసుపులేటి మూర్తి ఏకగ్రీవ ఎన్నిక
- నూతన పాలకవర్గానికి, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఎమ్మెల్సీ ఆలపాటి అభినందనలు

తెనాలి, నవంబర్ 23 (జర్నలిస్ట్ ఫైల్) : తెనాలి మున్సిపాలిటీ నూతన పాలకవర్గం కొలువుదీరింది. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఆర్టీవో రమణి, కమిషనర్ వెంకట అప్పలనాయుడు నూతన చైర్మన్ తోటకూర వెంకట రమణారావుతో పాటు ఇతర కౌన్సిలర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, తెనాలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారందరికీ, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఎమ్మెల్సీ ఆలపాటి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించగా, కూటమి తరపున తెలుగుదేశం పార్టీకి చెందిన పసుపులేటి మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మూర్తికి ఎమ్మెల్సీ ఆలపాటి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేసి తెనాలి పట్టణ అభివృద్ధికి బలమైన పునాది వేయాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత నూతన పాలకవర్గంపై ఉందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

కౌన్సిలర్ పదవి కేవలం ఒక హోదా మాత్రమే కాదని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత అని పేర్కొన్నారు.

తెనాలి పట్టణానికి చారిత్రక, వాణిజ్య, సాంస్కృతిక ప్రాధాన్యత ఉందని, దాని గౌరవాన్ని మరింత పెంచేలా నూతన పాలకవర్గం పనిచేయాలని సూచించారు. పట్టణంలో రహదారుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, ప్రజారోగ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కౌన్సిలర్లు చొరవ చూపాలని కోరారు.

ప్రజలతో మమేకమై, వారి మధ్య ఉంటూ, అవసరాలకు అనుగుణంగా పాలన అందించినప్పుడే ప్రజాప్రతినిధులకు నిజమైన గుర్తింపు లభిస్తుందని ఆలపాటి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా పట్టణ సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ సహకారంతో తెనాలి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

ప్రజల నమ్మకమే ప్రజాప్రతినిధులకు అసలైన బలమని, వారి ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రథమ కర్తవ్యమని ఆలపాటి పేర్కొన్నారు. నూతన పాలకవర్గం ఐకమత్యంతో పనిచేసి తెనాలి పట్టణానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, నన్నపనేని సుధాకర్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శాఖమూరి నారాయణ ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో థాయ్ సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి



- థాయ్ లాండ్ అంబాసిడర్ చవనార్ట్ థాంగుసుమ్ ఫంట్‌ను కోరిన మంత్రి లోకేష్

విశాఖపట్నం,నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : భారతదేశంలోని థాయ్ లాండ్ రాయబారి చవనార్ట్ థాంగుసుమ్ ఫంట్ తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ నోవాటెల్ హోటల్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీలో బుద్ధిస్ట్ హెరిటేజ్, ఎయిర్ కనెక్టివిటీ, టూరిజం అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు. బీహార్‌లోని బోధ్‌గయ తరహాలో థాయ్ బౌద్ధ సన్యాసులు, యాత్రికుల కోసం ప్రత్యేక బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలి. అమరావతిలోని మహాచైత్య స్థూపాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకుని నాగార్జునకొండ, తొట్లకొండ, బావికొండ ప్రాంతాలను ఈ సర్క్యూట్‌లో చేర్చాలి. రాజధాని అమరావతి ప్రాంతంలో థాయ్ సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, థాయ్‌లాండ్ ప్రతిపాదించిన మ్యూజియంలు, సాంస్కృతిక సంస్థలతో అనుసంధానించాలని కోరారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బౌద్ధ తత్వవేత్త ఆచార్య నాగార్జున పేరు మీద బౌద్ధ అధ్యయన కేంద్రం ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని థాయ్ లాండ్ యూనివర్సిటీలు, బౌద్ధ సంస్థలకు ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. విశాఖపట్నం–థాయ్‌లాండ్ మధ్య క్రూయిజ్ పర్యాటకం, తీరప్రాంత పర్యాటకాన్ని బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌తో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. విద్య, నైపుణ్యాభివృద్ధికి థాయ్‌లాండ్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మధ్య సహకార వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

చవనార్ట్ థాంగుసుమ్ ఫంట్ స్పందిస్తూ.. భారత్, థాయ్‌లాండ్ దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలుగా అవతరించాయి. ఆసియాన్ దేశాలతో భారత్ జరిపే మొత్తం వాణిజ్యంలో థాయ్‌లాండ్ వాటా 16.7 శాతంగా ఉందన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

పంచాయతీ ఎన్నికల్లో రెండో రోజు భారీగా నామినేషన్లు



- రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 16,505.. వార్డులకు 60,420 దాఖలు
- 25 జిల్లాల్లో 4,244 పంచాయతీలకు ఎన్నికలు

విజయవాడ,నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు ఊపందుకుంది. రెండో రోజు ఆదివారం సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు మొదటి రోజుతో పోలిస్తే భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. రెండు రోజుల్లో సర్పంచ్ పదవులకు 16,505, వార్డు సభ్యుల స్థానాలకు 60,420 నామినేషన్లు అందినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు.

రాష్ట్రంలో మూడో విడతలో 25 జిల్లాల పరిధిలోని 214 మండలాల్లో 4,244 గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 21న ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 4,929, వార్డు సభ్యుల స్థానాలకు 13,611 నామినేషన్లు దాఖలయ్యాయి. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 11,576, వార్డు సభ్యుల స్థానాలకు 46,809 నామినేషన్లు వచ్చాయి. దీంతో రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు మొత్తం 16,505, వార్డు సభ్యుల స్థానాలకు 60,420 నామినేషన్లు నమోదయ్యాయి.

శ్రీకాకుళం నుంచి నంద్యాల వరకు 25 జిల్లాల్లో నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. పోలవరం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తిరుపతి జిల్లాల్లో మూడో విడతలో ఎన్నికలు నిర్వహించాల్సిన గ్రామ పంచాయతీలు లేవని ఎన్నికల సంఘం తెలిపింది.

నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ల పరిష్కారం సహా ఎన్నికల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

డిసెంబరు 15లోగా సూర్యఘర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- ఏపీసీపీడీసీఎల్ పరిధిలో 1.58 లక్షల ఇళ్లలో సోలార్ వ్యవస్థల ఏర్పాటు పూర్తి
- అధికారులు, వెండార్లకు సీఎండీ పి.పుల్లారెడ్డి ఆదేశం



విజయవాడ, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : పీఎం సూర్యఘర్ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను డిసెంబరు 15లోగా పూర్తి చేయాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి అధికారులను, సోలార్ వెండార్లను ఆదేశించారు. పథకం అమలులో వేగం పెంచేందుకు అధికారులు, వెండార్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఎనిమిది జిల్లాలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, సోలార్ వెండార్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా సాధించిన లక్ష్యాలు, మిగిలిన పనుల పురోగతిని పరిశీలించారు. ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ సబ్సిడీ పథకంతో అనుసంధానంగా ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలో 1,91,242 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల ఇళ్లలో 382.48 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. నవంబరు 22 నాటికి 1,58,800 ఇళ్లలో ఏర్పాటు పూర్తికాగా, వాటి సామర్థ్యం 317 మెగావాట్లకు చేరింది. మిగిలిన ఇళ్లలోనూ త్వరితగతిన వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సీఎండీ ఆదేశించారు.

జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని రోజువారీగా పనుల పురోగతిని పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. సోలార్ వెండార్లు అవసరమైన వనరులు సమకూర్చుకుని ఇన్‌స్టాలేషన్ పనులను వేగవంతం చేయాలన్నారు. అర్హులైన వినియోగదారులకు ప్రభుత్వ ఆర్థిక సాయం గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, దరఖాస్తు నుంచి వ్యవస్థ ఏర్పాటు వరకు సహకారం అందించాలని పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంతో గృహ వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు, సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని పుల్లారెడ్డి తెలిపారు. సమావేశంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ హెచ్ఆర్) టీవీఎస్ఎన్ మూర్తి, సీజీఎం (ప్రాజెక్ట్స్) కె.లింగమూర్తి, సీజీఎం (ఐపీసీ) విజయ్‌కుమార్, ఎనిమిది జిల్లాల అధికారులు, సోలార్ వెండార్లు పాల్గొన్నారు.

అమెజాన్‌లో వీఐవీఐటీ విద్యార్థులకు కొలువులు



- ఇద్దరికి రూ.46 లక్షల వార్షిక వేతనం

గుంటూరు,నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్): వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (వీఐవీఐటీ) విద్యార్థులు అంతర్జాతీయ ఐటీ దిగ్గజం అమెజాన్‌లో భారీ వేతనాలతో ఉద్యోగాలు సాధించారు. అమెజాన్ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో ఇద్దరు విద్యార్థులు ఏడాదికి రూ. 46 లక్షల వేతనంతో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని వర్సిటీ ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహాదేవ్ వెల్లడించారు.

వీఐవీఐటీలో చివరి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) చదువుతున్న చెన్నమల్లు వరలక్ష్మి ప్రసన్న డేటా ఇంజినీర్‌గా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగానికి చెందిన ఆర్. కుసుమ అశ్విని ప్రోగ్రామర్ అనలిస్ట్‌గా ఎంపికయ్యారు.

వర్సిటీ కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డేటా స్ట్రక్చర్స్, అల్గారిథమ్స్, క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ రంగాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు మహాదేవ్ తెలిపారు. రియల్‌టైమ్ ప్రాజెక్టులు, లాజికల్ రీజనింగ్, వర్చువల్ నైపుణ్యాలపై నిరంతర సాధనతో విద్యార్థులు అంతర్జాతీయ సంస్థల్లో అధిక వేతనాలతో ఉద్యోగాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరపు ప్లేస్‌మెంట్లకు ఈ నియామకాలు శుభారంభమని వర్సిటీ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది విద్యార్థులు ప్రముఖ అంతర్జాతీయ సంస్థల్లో భారీ వేతనాలతో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ టి. శ్రీనివాసరావు, అధ్యాపకులు అభినందించారు.

విశాఖ నగర మేయర్ ముక్కా శ్రావణిని పరామర్శించిన మంత్రి లోకేష్



విశాఖపట్నం, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : విశాఖపట్నం నగర మేయర్ ముక్కా శ్రావణి, కుటుంబ సభ్యులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం పరామర్శించారు. ఆమె తండ్రి, టీడీపీ నేత ముక్కా ముత్యాల నాయుడు శుక్రవారం మృతిచెందారు. ఈ నేపథ్యంలో విశాఖలోని ఆమె నివాసానికి వెళ్లిన మంత్రి లోకేష్.. ముక్కా శ్రావణి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముత్యాల నాయుడు చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. కార్పొరేటర్ గా, టీడీపీ నేతగా, విశాఖ జిల్లా పార్టీ బీసీ విభాగం ఉపాధ్యక్షుడిగా ముత్యాలనాయుడు ప్రజలకు, పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని చెప్పారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి లోకేష్ వెంట ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడె పట్టాభిరాం, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ గండి బాబ్జి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో దాడులపై ఎస్ఈసీకి టీడీపీ ఫిర్యాదు

- పలు ఘటనలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సమర్పించిన నేతలు
- దాడులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని వినతి



విజయవాడ,నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పలు ప్రాంతాల్లో తమ పార్టీ మద్దతుదారులపై వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడుతున్నాయని తెలుగుదేశం పార్టీ నేతలు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్సీ వర్ల రామయ్య నేతృత్వంలోని బృందం సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను కలిసి వినతిపత్రం అందజేసింది.

అనంతపురం జిల్లా యాడికి మండలం పుప్పాల గ్రామంలో ఈ నెల 22న నామినేషన్లు వేసి తిరిగి వస్తున్న టీడీపీ మద్దతుదారులపై దాడి జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో ఐదుగురు గాయపడగా, చరణ్ అనే కార్యకర్త పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను కమిషన్‌కు అందజేశారు. సోమవారం గురజాల నియోజకవర్గంలోని గొట్టిముక్కల గ్రామంలో నామినేషన్లు వేసేందుకు వెళ్తున్న తమ శ్రేణులపై కర్రలు, రాళ్లతో దాడి చేశారని ఆరోపించారు.

అనంతపురం జిల్లా కుందుర్పి మండలం మలయనూరు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ మద్దతుదారులపైనా దాడి జరిగినట్లు ఫిర్యాదు చేశారు. కొన్ని ఘటనల్లో పోలీసులపైనా దాడికి యత్నించారని పేర్కొన్నారు. బాధితుల ఫొటోలు, వీడియోలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను ఆధారాలుగా సమర్పించారు. దాడులకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అనంతరం వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ అధ్యక్షుడు జగన్ రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడే విధానాన్ని అనుసరిస్తున్నారని ఆరోపించారు. ఆళ్లగడ్డ, గురజాల, తాడిపత్రి, పుంగనూరు, పులివెందుల తదితర నియోజక వర్గాల్లో కొంతమంది నేతలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. పల్నాడులో టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు ప్రజాదరణ పెరుగుతోందని, అందుకే ఇతర నియోజకవర్గాల నేతలను తీసుకొచ్చి గొడవలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. దౌర్జన్యాలతో ఓట్లు సాధించలేరని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు, ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్‌పర్సన్ పీతల సుజాత, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్, ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, టీటీడీ స్థానిక సలహా కమిటీ అధ్యక్షుడు కనకమేడల వీరాంజనేయులు పాల్గొన్నారు.

జస్టిస్ ఎం.ఎస్. లిబర్హాన్ సేవలు శ్లాఘనీయం

- ఏపీ హైకోర్టు మొదటి కోర్టు హాలులో జస్టిస్ ఎం.ఎస్. లిబర్హాన్ సంస్మరణ సభ
- సంస్మరణ సభకు హాజరైన ఏపీ హైకోర్టు ఫుల్ బెంచ్ న్యాయమూర్తులు



అమరావతి, నవంబరు 23 (జర్నలిస్ట్ ఫైల్) : రాజ్యాంగపరమైన, పరిపాలనాపరమైన కేసుల విచారణలో జస్టిస్ ఎం.ఎస్. లిబర్హాన్ తనదైన ముద్ర వేశారని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ పేర్కొన్నారు.

జస్టిస్ ఎం.ఎస్. లిబర్హాన్ మృతికి సంతాపం తెలుపుతూ సోమవారం ఏపీ హైకోర్టులోని మొదటి కోర్టు హాలులో సంస్మరణ సభ నిర్వహించారు. తొలుత ఫుల్ కోర్టు ఆయన మృతికి సంతాప సూచకంగా ఒక నిమిషం పాటు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ ఎం.ఎస్. లిబర్హాన్ కుటుంబ సభ్యులు కూడా వర్చువల్ విధానంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు.

ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ మాట్లాడుతూ, జస్టిస్ ఎం.ఎస్. లిబర్హాన్ 1938 నవంబర్ 11న ప్రస్తుత చండీగఢ్ సమీపంలోని ఒక గ్రామంలో జన్మించారని తెలిపారు. ఆయన ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యను అంబాలా, చండీగఢ్‌లలో పూర్తిచేశారని పేర్కొన్నారు. 1962లో న్యాయవాదిగా నమోదు చేసుకున్న ఆయన, తొలుత అంబాలా జిల్లా కోర్టులో కొంతకాలం న్యాయవాద వృత్తిని కొనసాగించి, 1964లో పంజాబ్ మరియు హర్యానా హైకోర్టుకు మారారని వివరించారు.

1987 ఫిబ్రవరి 11న పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారని, 1997 జూలై 7న మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. అనంతరం 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వచ్చి, 2000లో పదవీ విరమణ చేసే వరకు ఆ పదవిలో కొనసాగారని పేర్కొన్నారు.

1992 డిసెంబర్ 6న అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనపై విచారణ జరిపేందుకు అప్పటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు ప్రభుత్వం 1992 డిసెంబర్ 16న జస్టిస్ ఎం.ఎస్. లిబర్హాన్ అధ్యక్షతన ఏకసభ్య విచారణ కమిషన్‌ను నియమించిందని ప్రధాన న్యాయమూర్తి గుర్తుచేశారు. సుమారు 17 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా విచారణ జరిపిన అనంతరం జస్టిస్ లిబర్హాన్ 2009లో తన నివేదికను సమర్పించారని తెలిపారు.

ఈ సందర్భంగా అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభునాథ్ వాసిరెడ్డి మాట్లాడుతూ, జస్టిస్ ఎం.ఎస్. లిబర్హాన్ న్యాయ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. న్యాయరంగానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అనుసరించిన న్యాయమార్గం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఫుల్ బెంచ్ న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. లక్ష్మీనారాయణ, ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ బాలాజీ, బార్ కౌన్సిల్ ప్రతినిధులు, ప్రభుత్వ సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

Owned, Edited & Published by D.Ajay. Published from 126-352, 4Th Lane, Kodandarama Nagar, Gorlavaripalem Road, Gorantla, Guntur-522034 (A.P).
Printed by C.Sridhar Reddy at Teja Cards and Stationery, Shop no.1, 22-11-170, T.V Street, Lalapet,Guntur-522003(A.P.). Editor : D.Ajay. Phones: 7661805968, 9966319999. Email: dasariajjay@gmail.com